NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, గురువారం 05-09-2024 సంపుటి : 15 సంచిక : 76, పేజీలు 12 వెల : 4/-




3 లో..

## వరద బాధిత కస్టమర్లకు ఉచిత సేవలు




3 లో..

## భారీగా పెరిగిన వ్యక్తిగత రుణాలు



# పవర్ లూం క్లస్టర్‌ను మంజూరు చేయండి

యార్న్ డిపోను ఏర్పాటు చేయండి

సబ్సిడీని 80 శాతానికి పెంచండి

పావులా వడ్డీకే రుణాలందించండి

కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను కలిసిన బండి సంజయ్

సానుకూలంగా స్పందించిన గిరిరాజ్ సింగ్

వార్త 2లో

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను కోరారు. దీంతో పాటు నేషనల్ హ్యాండ్లూం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో(యార్న్ డిపో)ను ఏర్పాటు చేయాలని విజప్తి చేశారు.

# హైడ్రా పేరుతో బెదిరింపులపై కఠిన చర్యలు

- వసూళ్లకు పాల్పడితే నేరుగా జైలుకే పంపిస్తాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్రంగా హెచ్చరిక
- అమీన్‌పూర్‌లో బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

వార్త 2లో



హైడ్రా పేరుతో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడితే జైలుకు పంపిస్తా మని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. సామాజిక కార్యక ర్తల ము సుగులో బిల్డర్లను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. హైడ్రాలో ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నట్లు బెదిరిస్తున్నారని చెప్పారు.



# వరద బాధితులకు పెద్ద ఎత్తున విరాళాలు

చంద్రబాబును కలిసి చెక్కులు, నగదు అందజేసిన ప్రముఖుల

విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం

విజయవాడ : నీలగిరి వార్త ప్రతినిధి

వరద ప్రభావిత ప్రజలను ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో విరివిగా విరాళాలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు అనేక మంది వ్యక్తులు, సంస్థలు విరాళాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద ముఖ్యమంత్రిని కలిసి పలువురు విరాళాలు అందించారు.

# అధికారులు రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలి.. ఈటెల రాజేందర్



మేడ్చల్, నీలగిరి వార్త ప్రతినిధి

జిల్లా అధికారులు పక్షపాత రహితంగా పథకాలను ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో వార్తలాప్ మీడియా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ను ప్రారంభించిన అనంతరం ఈటెల మాట్లాడుతూ అధికారులు రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతం, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, ఎమ్మెల్యేలు వివేక్, మాధవరం కృష్ణా రావ్, మేడ్చల్ జిల్లా ఇన్చార్జి డి.పి.ఆర్.వో స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్‌కు పవన్ ప్రశంసలు

## హైడ్రా ఏర్పాటుపై హర్షం

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ని ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు.. ఐపిఎస్ రంగనాథ్ సారధ్యంలో హైడ్రా ఏర్పాటు చేసి మంచిపని చేశారంటూ కితాబు ఇచ్చారు.. విజయవాడలో నేడు పవన్ మీడియాతో మాట్లాడుతూ, చెరువులలోనే ఇళ్లు కడితే నీళ్లు ఎక్కడికి వెళతాయని ప్రశ్నించారు.. హైడ్రా ఏర్పాటుతో హైదరాబాద్ లోని చెరువులకు చెర వీడుతుందంటూ వ్యాఖ్యానించారు. అసలు అక్రమ నిర్మాణాలు జరగకుండా అడ్డుకుంటే.. ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. హైడ్రాలాంటివి కచ్చితంగా ఉండాలని అన్నారు. ఎపిలో కూడా అటువంటి వ్యవస్థ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తానని అన్నారు పవన్ కల్యాణ్.




## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు హైదరాబాద్ వాసులు మరణించారు. టెక్సాస్ రాష్ట్రంలోని అన్నాలోని రోడ్డు నంబర్ 75లో శుక్రవారం వరుసగా 5 వాహనాలు ఒకదానికొకటి అతి వేగంతో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు భారతీయులు దుర్మరణం చెందారు. మృతులను హైదరాబాద్‌కు చెందిన ఓరంపాటి ఆర్యన్ రఘునాథ్, ఫారూక్ షేక్, పాలచర్ల లోకేశ్, తమిళనాడుకు చెందిన దర్శిని వాసుదేవన్‌గా గుర్తించామని వెల్లడించారు.

# సింగపూర్‌లో మోదీకి ఘన స్వాగతం..

ఢోలు వాయించిన ప్రధాని..

న్యూఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన కొనసాగుతోంది. ఇవాళ బ్రూనై పర్యటనను ముగించుకొని సింగపూర్ వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో సింగపూర్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయ్యారు. ఈ సందర్భంగా మోదీకి ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు మోదీకి గ్రాండ్ వెల్‌కమ్ పలికారు. మోదీకి ఓ మహిళ రాఖీ కూడా కట్టింది. ఈ సందర్భంగా అక్కడ బస చేస్తున్న హెూటల్ వద్ద మోదీ ఢోలు వాయించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# లక్ష చెట్లు నేలకూలడంపై మంత్రి సీతక్క విస్మయం

ములుగు, నీలగిరి వార్త ప్రతినిధి



మేడారంలో 500 ఎకరాల్లో చెట్లు నేలకొరగడంపై మంత్రి సీతక్క ఆరా తీశారు. రాష్ట్ర సచివాలయం నుంచి పీసీసీఎఫ్, డీఎఫ్ఓలతో టెలిఫోన్లలో మంత్రి మాట్లాడారు. రెండు రోజుల క్రితమే చెట్లు నేలకొరిగిన ప్రాంతాన్ని సీతక్క సందర్శించారు. లక్ష చెట్ల వరకు నేలకూలడం పట్ల మంత్రి విస్మయం చెందారు. ఈ స్థాయిలో అటవీ విధ్వంసం జరగడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు అడవుల్లో సుడిగాలి వల్ల లక్ష చెట్ల వరకు నేలకొరిగాయన్నారు. వందల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని తెలిపారు. వృక్షాలు కూలడంపై విచారణకు ఆదేశించామన్నారు. డ్రోన్ కెమెరాల సహాయంతో జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అడవిలో సుడిగాలి వచ్చింది కాబట్టి ప్రాణనష్టం జరగలేదన్నారు. ఈ సుడిగాలి గ్రామాల్లో సంభవించి ఉంటే పెను విధ్వంసం జరిగేదన్నారు. సమక్క సారలమ్మ తల్లుల దయ వల్లే సుడిగాలి ఊర్ల మీదకు రాలేదన్నారు. తల్లుల దీవెనతోనే ప్రజలకు సురక్షితంగా బయటపడగలిగారన్నారు.



# వరద బాధితుల కోసం నెల జీతం విరాళంగా ప్రకటించిన బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జన జీవనం స్తంభించిపోయింది. భారీ వర్షాలకు పలు చోట్ల చెట్లు, కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పంటలు దెబ్బతిన్నాయి.ఈ వరదలకు అనేక మంది ప్రజలు ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ముందుకొచ్చారు. తమ వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక నెల జీతం విరాళంగా ప్రకటించారు.

# హైడ్రా పేరుతో బెదిరింపులపై కఠిన చర్యలు

వసూళ్లకు పాల్పడితే నేరుగా జైలుకే పంపిస్తాం

హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్రంగా హెచ్చరిక

అమీన్‌పూర్‌లో బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

హైడ్రా పేరుతో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడితే జైలుకు పంపిస్తా మని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. సామాజిక కార్యక ర్తల ముసుగులో బిల్డర్లను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. హైడ్రాలో ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నట్లు బెదిరిస్తున్నారని చెప్పారు. తమ విభాగాన్ని నీరుగార్చే ప్రయత్నాలు, తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైడ్రా పేరుతో డబ్బు కావాలని ఒత్తిడి చేస్తే స్థానిక పోలీస్‌స్టేషన్, ఏసీబీకి ఫిర్యాదు చేయాలని రంగనాథ్ సూచించారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో డబ్బు వసూళ్లకు పాల్పడిన విప్లవ్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. సోషల్ వర్కర్ ముసుగులో హైడ్రా పేరు చెప్పి రూ. 20 లక్షలు ఇవ్వాలని బిల్డర్లను డిమాండ్ చేసిన వ్యక్తిపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో సాయివిల్లాస్ రోడ్డులో ఎంసీఆర్‌ఓ ప్రాజెక్ట్ పేరుతో జూబ్లీహిల్స్ కు చెందిన బిల్డర్లు వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్‌రెడ్డి అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారు. అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ, అపార్ట్‌మెంట్ పెద్దచెరువు నాలా బఫర్‌జోన్ పరిధిలోకి వస్తుందని, అదే కాలనీలో అద్దెకు ఉండే ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బండ్ల విప్లవ్‌సిన్హా కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ప్లాట్లు చూసేందుకు వచ్చే కస్టమర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నాడు. సామాజిక కార్యకర్తగా చెప్పుకునే ఆయన పలు ప్రభుత్వ శాఖలకు పదేపదే ఫిర్యాదులు చేస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాను అడ్డం పెట్టుకుని పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేయడం ప్రారంభించాడు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పలుమార్లు అమీన్‌పూర్‌లో పర్యటించిన సందర్భంలో ఠంచన్‌గా ప్రత్యక్షమై ఆయనతో ఫొటోలు తీయించుకున్నాడు. గత నెలలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చిన మరుసటి రోజు బిల్డర్లు రాజేంద్రనాథ్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి లను అశోక్‌నగర్ పిస్తాహౌజ్ వద్దకు పిలిపించి, తనకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చాలా దగ్గర అని ఫొటోలు చూపించి బెదిరించాడు. అపార్ట్‌మెంట్ కూల్చకుండా ఉండాలంటే తనకు రూ.20 లక్షలు ముట్టచెప్పాలని లేదంటే, పత్రికల్లో వార్తలు రాయించి కూల్చివేయిస్తానన్నాడు. మరోమారు గచ్చిబౌలి ఆఫ్రికన్ కాఫీ హౌజ్ వద్దకు పిలిపించి తక్షణం ఎంతోకొంత డబ్బు ఇవ్వాలని, లేదంటే కూల్చడం ఖాయమని తీవ్రంగా బెదిరించాడు. హైడ్రా కమిషనర్‌తో పాటు గతంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహతో దిగిన ఫొటోలను చూపించి బ్లాక్‌మెయిల్ చేయడంతో బిల్డర్లు కంగుతిన్నారు. ఇతడి వేధింపులు భరించలేక బాధితులు అమీన్‌పూర్ పోలీసస్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అమీన్‌పూర్ ఎస్ఐ టి.విజయరావు తెలిపారు.

# వరద ప్రాంతాల్లో అంబులెన్సులు

ప్రతి గ్రామ సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్

ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసరాలు

చనిపోయిన వారిని గుర్తించి కుటుంబాలకు అప్పగింత

లోకేశ్‌కు బుడమేరు రక్షణ బాధ్యతల పర్యవేక్షణ

మంత్రులు,అధికారులు, కలెక్టర్లతో సిఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అంబులెన్స్‌లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరఫునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందజేయాలి. 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు, కిలో చక్కెర ఇవ్వాలి. మొబైల్ రైతుబజార్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు కూరగాయలు అందజేయాలి. ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారాన్ని ప్రభుత్వం తరఫున అందించాలి. జ్వరాల నుంచి జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలి. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలని చంద్రబాబు తెలిపారు. మరోవైపుఅకాల వర్షాలు వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగింది. దీంతో బుడమేరుకు గండ్లు పడిన ప్రదేశంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలకు అధికారులు ఉపక్రమించారు. కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరుకి మూడు చోట్ల గండ్లు పడ్డాయి. 200 మీటర్ల మేర గండ్లు పడడంతో కవులూరు, ఈలప్రోలు రాయనపాడు, సింగినగర్ మీద బుడమేరు విరుచుకుపడింది. వరద ఉధృతి తగ్గడంతోఇరిగేషన్ అధికారులు గండ్లను పూడుస్తున్నారు. గండ్లు పడడానికి ప్రధాన కారణం గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మట్టి తవ్వకాలేనని రైతులు అంటున్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.మరోవైపు బుడమేరుకు పడిన గండ్లు పూడ్చివేత కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి లోకేష్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. బుడమేరు కుడి, ఎడమ ప్రాంతాల్లో పడిన గండ్లు గురించి నారా లోకేష్.. అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గండ్లు పూడ్చివేత పనులను పర్యవేక్షించడానికి బుడమేరు వద్దకు లోకేష్ బయలుదేరి వెళ్లారు. మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో సహాయ చర్యలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. వరద బాధితులకు ఉదయమే ఇళ్లకు వెళ్లి 1200 మంది టీడీపీ కార్యకర్తలు టిఫిన్, పాలు అందజేశారు. వరద ప్రభావానికి గురైన 36 వార్డుల్లో మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయి.అకాల వర్షాల వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగిందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాత్రి, బుధవారం తెల్లవారుజామున మైలవరం, ఎగువ ప్రాంతమైన ఖమ్మం ఏరియాలో వర్షాలు పడటం వల్ల బుడమేరుకు 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తోంది. కొండపల్లి శాంతినగర్ ఎర్రబడ్జి వద్ద ఉన్న చెరువు కట్ట కూడా తెగిందన్నారు. దయచేసి చెరువుల గండ్లను తక్షణమే పూడ్చాలని విజ్ఞప్తి చేశారు. అలానే బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తను గొల్లపూడి మార్కెట్ యార్డులో ఉన్నానని, జక్కంపూడి కాలనీలోని వరద బాధితులకు ఆహారాన్ని పంపించే పనిలో నిమగ్నమై ఉన్నానన్నారు. అత్యవసరమైతే తనకు ఫోన్ చేయాలని వసంత కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# పవర్ లూం క్లస్టర్‌ను మంజూరు చేయండి

యార్న్ డిపోను ఏర్పాటు చేయండి

సబ్సిడీని 80 శాతానికి పెంచండి

పావులా వడ్డీకే రుణాలందించండి

కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను కలిసిన బండి సంజయ్

సానుకూలంగా స్పందించిన గిరిరాజ్ సింగ్

ఢిల్లీ : నీలగిరి వార్త ప్రతినిధి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను కోరారు. దీంతో పాటు నేషనల్ హ్యాండ్లూం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో(యార్న్ డిపో)ను ఏర్పాటు చేయాలని విజప్తి చేశారు. అట్లాగే ముడిసరుకు ఖర్చుల కారణంగా నేతన్నలు తీవ్రమైన ఆర్ధిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సబ్సిడీని 80శాతం మేరకు పెంచాలని కోరారు. ఈరోజు ఢిల్లీలో గిరిరాజ్ సింగ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ను ఏర్పాటు చేయడం వల్ల వేలాది మంది నేత కార్మి కులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ముఖ్యంగా యంత్రాల ఆధు నీకరణతో పాటు ఉత్పాదకతను, కార్మికుల మధ్య ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంచుతుందన్నారు. నాణ్యమైన వస్త్రాలను అందించడం తో పాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అట్లాగే యార్న్ డిపో ఏర్పాటు వల్ల సిరిసిల్ల నేత కార్మికులకు ముడి సరకులు సులభంగా తక్కువ ధరకు లభిస్తాయన్నారు. ప్రస్తుతం నేత కార్మికులు తీవ్రమైన ఆర్ధిక ఇబ్బందుల్లో ఉన్నారని, పెరిగిన ఖర్చుల వల్ల ముడి సరకులను కూడా కొనుగోలు చేయడం కష్టమైందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీని 80శాతానికి పెంచడంతో పాటు పావలా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బండి సంజయ్ విజ్ఞప్తి పట్ల జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. యార్న్ డిపో ఏర్పాటుతో పాటు పవర్ లూం క్లస్టర్ మంజూరుపై చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. 80శాతం సబ్సిడీ, పావలా వడ్డీకే రుణాలు వంటి అంశాల అమలు సాధ్యాసాధ్యాలపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

# ధ్వంసమైన రైల్వే ట్రాక్‌ల పునరుద్ధరణ

విజయవాడ-సికింద్రాబాద్ మధ్య రైళ్ల రాకపోకలు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

:మహబూబాబాద్ జిల్లాలో ఆరు చోట్ల ధ్వంసమైన రైల్వే ట్రాక్‌ల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. దీంతో విజయవాడ-హైదరాబాద్ మధ్య రైలు సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. వరంగల్ మీదుగా హైదరాబాద్ వెళ్లే రైళ్లను అధికారులు పంపిస్తున్నారు. ట్రయల్ రన్‌లో భాగంగా విజయవాడ నుంచి గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను హైదరాబాద్‌కు పంపించారు. గుంటూరు, విజయవాడ,వరంగల్ మీదుగా గోల్కొండ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్‌కు చేరనుంది. ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, ట్రాక్‌ల కింద మట్టి కొట్టుకుపోవడంతో దక్షిణ మధ్య రైల్వే చాలా రైళ్లను రద్దు చేసింది. దీంతో ఆయా ప్రాంతాలకెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వందలాది రైళ్లు రద్దు కావడంతో మూడురోజులుగా సికింద్రాబాద్ స్టేషన్‌లో జనం రద్దీ తగ్గిపోయింది. సికింద్రాబాద్ నుంచి వెళ్లే సింహపురి, మణుగూరు, శాతవాహన, చార్మినార్, విశాఖ, భాగ్యనగర్, కాకతీయ, బీదర్ వంటి రైళ్లు రద్దు కావడంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. సికింద్రాబాద్ నుంచి వెళ్లే సంత్రగచ్ ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం 6 గంటలు ఆలస్యంగా వెళ్లింది.

# వరదబాధితుల కోసం విరాళాల సేకరణ

ప్రజలను ఆదుకోవాలన్న సిటియూ నేతలు

తిరుపతి,నీలగిరి వార్త ప్రతినిధి

వరద ముప్పులో సర్వం కోల్పోయిన బాధితులను విరివిరిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో బుధవారం భవాని నగర్ సర్కిల్లో సిఐటియు ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగారావ్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల 17 మంది చనిపోయారని అన్నారు. కృష్ణానది బుడంమేరకు గత రెండు దశాబ్దాలలో ఎన్నడూ లేనంత వరదరావడం వల్ల లక్షలాదిమంది నిరాశ్రయులు అయ్యారని చెప్పారు. వందలాది ఇల్లు కూలిపోవడం కాకుండా వారి ఇంట్లో ఉన్న సామాన్లు నిత్యవసర సరుకులు పనికి రాకుండా పోయాయని తెలిపారు. వరద సహాయ కార్యక్రమంలో సిఐటియు భాగస్వామిగా ఉందని బాధితులకు వసతి ఆహారము నీరు అందించడానికి సిఐటియు కార్యకర్తలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సహాయం సరిపోదని మరింత కావాలంటే రాష్ట్ర ప్రజానీకం అంత తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి రూపొంది మాట్లాడుతూ విజయవాడలో ఇంకా చాలా దిగ్బంధంలోనే ఉందని ఆహారము మంచినీరు కోసం ప్రజలు పాట్లు పడుతున్నారని, ప్రతి ఒక్కరు వరద బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమం తిరుపతి భవాని నగర్ లోని అన్ని ప్రాంతాల్లో విరాళాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు, సిఐటియు జిల్లా నాయకులు జి బాలసుబ్రహ్మణ్యం, ఎస్ జై చంద్ర, టి సుబ్రహ్మణ్యం, వేణు 5వ జిల్లా కార్యదర్శి పి సాయిలక్ష్మి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి హేమలత, హకర్స్ బుజ్జమ్మ పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసు

వైసిపి నేతల ముందస్తు బెయిల్ తిరస్కరణ

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

టీడీపీ కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నివాసంపై జరిగిన దాడి కేసుల్లో వైసీపీ నేతలకు బిగ్ షాక్ తగిలింది. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ నేతలకు నిరాశే ఎదురైంది. వైసీపీ నేతలకు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణకు రాగా.. బెయిల్ ఇచ్చేందుకు ధర్మాసనం తిరస్కరించింది. హైకోర్ట్ ఉత్తర్వులను రెండు వారాల పాటు సస్పెండ్ చేసి తమకు సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వాలని వైసీపీ నేతల తరపు న్యాయవాదులు కోరారు. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు ఉందని వైసీపీ నేతల తరపు న్యాయవాదులు చెప్పారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు అలా లేదని కోర్టుకు టీడీపీ న్యాయవాదులు తీర్పు కాపీ ఇచ్చారు. అన్నింటినీ పరిశీలించిన హైకోర్టు తుది ఉత్తర్వులు మధ్యాహ్నం ఇస్తామని పేర్కొంది. ఈకాగా.. 2021 అక్టోబరు 19న జరిగిన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డ విషయం తెలిసిందే. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో పోలీసులు తూతూమంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. అయితే రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో ఈ కేసుపై దృష్టి సారించారు. ఈ ఘటనపై మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఇప్పటివరకు మొత్తం 106 మందికి టీడీపీ కార్యాలయంపై దాడిలో ప్రమేయం ఉన్నట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. 21 మందిని అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. మిగతా 85 మందికి మంగళగిరి రూరల్ పోలీసులు ఈ నెల 19 నుంచి నోటీసులు జారీ చేశారు. వీరిలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డితోపాటు, విజయవాడకు చెందిన వైసీపీ నేత దేవినేని అవినాష్, అరవ సత్యం వంటి ముఖ్య నేతలతోపాటు ఓ న్యూస్ చానల్ రిపోర్టర్ కూడా ఉన్నాడు. అందుబాటులో లేని వారి ఇళ్లకు నోటీసులు అతికిస్తున్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న సిలిండర్ల లారీ..తప్పిన పెను ప్రమాదం

వరంగల్,

గ్యాస్ సిలిండర్ల లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడింది. ఈ సంఘటన వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి ఖానాపురం మండల కేంద్రంలో విద్యుత్ స్తంభాలను ఢీకొని బోల్తా పడింది. అదృష్టవశాత్తు కరెంట్ తగలక పోవడంతో సిలిండర్లు పేలకుండా పోయాయి. లేకుంటే భారీ అగ్ని ప్రమాదం సంభవించేది. ఈ ప్రమాదంలో రెండు విద్యుత్తు స్తంభాలు విరిగిపోయాయి. లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. వరంగల్ నుంచి మహబూబాబాద్ జిల్లా బయ్యారం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. గాయపడిన డ్రైవర్‌ను హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కొట్టుకుపోయిన వాహనాల కోసం వెతుకులాట

విజయవాడ, నీలగిరి వార్త ప్రతినిధి

విజయవాడలో కురిసిన భారీ వర్షాలు, ముంచెత్తిన వరదలకు కొట్టుకు పోయిన వాహనాల కోసం వెతుకులాట మొదలు పెట్టారు. కొట్టుకుపోయిన తమ వాహనాలు సితార, చిట్టినగర్ ప్రాంతాల్లో తేలుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు కాలువల్లో తేలుతూ ఉండటం చూసి బాధపడ్డారు. మరికొందరు వారి వాహనాలకు కోసం పలు ప్రాంతాల్లో ఇంకా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. వరద నీటిలో చిక్కుకున్న వేలాది వాహనాలకు ప్రకృతి వైపరిర్యాల దృష్ట్యా ఇన్సూరెన్స్ వర్తించదు. అయితే ఆయా ఇన్సూరెన్స్ కంపెనీలతో మాట్లాడి బాధితులకు పరిహారాన్ని ఇప్పించే లాగా కూడా చర్యలు తీసుకోవడానికి ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# మేడారం అడవుల్లో టోర్నడోల బీభత్సం

50 వేలకు పైగా చెట్లు నేలమట్టం

ములుగు, నీలగిరి వార్త ప్రతినిధి

మేడారం అడవుల్లో సుడిగాలి బీభత్సం సృష్టించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో భారీ వృక్షాలు నేలమట్టమయ్యాయి. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో పెద్ద ఎత్తున గాలిదుమారం, సుడిగాలులు బీభత్సం సృష్టించడంతో మహావృక్షాలు కిందకూలాయి. ఒకే చోట మూడు కిలోమీటర్ల విస్తీర్ణంలో 50 వేలకు పైగా చెట్లు నేలమట్టమయ్యాయి. ఈ నెల 1వ తేదీన పరిశీలనకు వెళ్లిన అధికారులు సుడిగాలి బీభత్సానికి చెట్లు కూలడం చూసి స్థానికులు ఉలిక్కిపడ్డారు. టోర్నడోల కారణంగానే ఈ చెట్లు కూలి ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ వృక్షాలు కూడా నేలకు ఒరగడాన్ని బట్టి కనీసం గంటలకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వచ్చి ఉంటాయని తెలిపారు. అయితే 50 వేలకు పైగా చెట్లు కూలిపోవడంపై సమగ్ర విచారణ జరుపుతున్నామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

# భీమిలి తీరంలో విజయసాయి కుమార్తె అక్రమ నిర్మాణాలు

కూల్చివేతలు చేపట్టిన జివిఎంసి అధికారులు

విశాఖపట్టణం,నీలగిరి వార్త ప్రతినిధి

విశాఖ జిల్లా భీమిలి తీరంలో వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలను జీవీఎంసీ అధికారులు కూల్చివేసారు. భీమిలి జోన్ పట్టణ సహాయ ప్రణాళికాధికారి బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఉదయం 7 గంటల నుంచి బీచ్ ఒడ్డున హోటల్ కోసం వేసిన కాంక్రీట్ పిల్లర్స్, గోడలు, ఇతర నిర్మాణాలను తొలగిస్తున్నారు. కూల్చివేతల సందర్భంగా భీమిలి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ తొలగింపు పక్రియను ఎవరూ అడ్డుకోకపోవడంతో సజావుగా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. తొలగింపు పూర్తయ్యే సరికి సాయంత్రం అవుతుందని అంచనా వేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ ముఖ్య నాయకులు ఇక్కడి భూములను దౌర్జన్యంగా పెద్ద స్థాయిలో ఆక్రమించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డి కుమార్తె అక్రమాలపై జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్, మరికొందరు కూటమి నేతలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం భీమిలి తీరంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు నిర్ధరించింది.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# క్షమాపణ

జీవితంలో కొన్నిసార్లు తప్పులు, పొరబాట్లు సహజం. పశ్చాత్తాపపడే సందర్భాలూ ఎదురవుతాయి. అలాంటప్పుడు మన పశ్చాత్తాపాన్ని వ్యక్తీకరించే శక్తివంతమైన సాధనం క్షమాపణ. ఎదుటివారితో మూర?ంగా ప్రవర్తించినప్పుడో, వారికి నష్టం కలిగించినప్పుడో పశ్చాత్తాపపడతాం%ొ%క్షమాపణలు కోరతాం. ఆ క్షమాపణ హృదయపూర్వకంగా వుండాలి. ఆ భావన గుండె లోతుల్లోంచి రావాలి. కానీ, పదేపదే తప్పులు చేస్తూ%ొ%క్షమాపణలు కోరుతుంటే, దానికి విలువ, నమ్మకం వుండవు. 'క్షమాపణ అంటే-కొత్త ఆరంభం కోసం మరొక అవకాశం' అంటారు దక్షిణాఫ్రికా ఆంగ్లికన్ బిషప్ డెస్మండ్ టుటు. నమ్మకం దారుణంగా దెబ్బతిన్న చోట క్షమాపణకు అర్థం వుండదు. 'అతిగా క్షమాపణలు చెప్పడం నాయకుల నిజాయితీని ప్రశ్నార్థకం చేస్తుంది' అంటారు ఐరిస్ సాఫ్ట్‌వేర్ సంస్థ యజమాని శరద్ వర్మ.ప్రధాని నరేంద్రమోడీ శివాజీ విగ్రహాన్ని



ప్రారంభించిన తొమ్మిది నెలల్లోనే కూలిపోయిన ఉదంతంపై క్షమాపణలు చెప్పారు. అదే సందర్భంలో%ొ%కొంతమంది వీర సావర్కర్‌ను సైతం అవమానిస్తూ వుంటారని, అందుకు వారు క్షమాపణలు మాత్రం కోరరు' అని విమర్శించారు. సావర్కర్‌ను స్వాతంత్ర్య సమరయోధుల జాబితాలో నిలపాలన్న ఆయన తాపత్రయం, నేను కాబట్టి క్షమాపణలు చెప్పాను అన్న అతిశయం కనిపిస్తోంది తప్ప%ొ%పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పినట్లుగా లేదు. గతేడాది ఎన్నికల ముందు హడావుడిగా శివాజీ విగ్రహం పెట్టి లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. మళ్లీ ఇప్పుడు మహారాష్ట్రతో సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు రాబోతున్న సమయంలో విగ్రహం కూలిపోవడంతో తప్పనిసరై క్షమాపణలు చెప్పినట్లుగా కనిపిస్తోంది.

**గతంలోను పలుమార్లు క్షమాపణలు చెప్పిన సందర్భాలున్నాయి. రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిన సందర్భంలో 'రైతులను ఒప్పించలేకపోయాన్క్షమించండి' అంటూ ఆ చట్టాలను విరమించుకున్నారు.**

కాని, వాటి సారాంశాన్ని దొడ్డిదారిన అమలుకు పూనుకుంటున్నారు. కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ విధించినందుకు క్షమాపణలు కోరారు. ఢిల్లీలో జరిగిన జి-20 సదస్సు వల్ల అక్కడి ప్రజలకు ఇబ్బంది కలిగిందని క్షమాపణలు కోరారు. ప్రజలకు జరిగిన నష్టానికి ఏనాడూ క్షమాపణలు చెప్పని మోడీ%ొ%ఇప్పుడు చెప్పడం మొసలి కన్నీరులా కనిపిస్తున్నది. నిజానికి మోడీ క్షమాపణలు చెప్పాల్సి వస్తే%ొ% చాలా వాటికి చెప్పాలి. ఆరడుగుల శివాజీ విగ్రహానికి మాత్రమే అనుమతి వుంటే, 35 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసి, రూ.2.44 కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఢిల్లీ చుట్టూ వేలాది రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నెలల తరబడి ఆందోళన చేసినా 'రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించిన నీరో చక్రవర్తి'లా మౌనంగానే వున్నారే తప్ప ఒక్క మాటా పలకలేదు. నోట్ల రద్దు వల్ల దేశ ప్రజలంతా ఇబ్బందులు పడ్డారు. అనేకమంది చనిపోయారు. మణిపూర్‌లో మారణహోమం జరుగుతున్నా, మహిళను వివస్త్రను చేసి రోడ్డుపై పరుగులెత్తించారు. మైనారిటీలపై అనేక మూకదాడులు జరిగినా, 'లైంగిక వేధింపులకు గురవుతున్నాం..కాపాడండని రెజ్లర్లు నిరసన దీక్ష చేసినా%ొ% నిర్భయ నుంచి కోల్‌కతాలో జరిగిన అభయ ఘటన వరకు మోడీ చాలా వాటికి క్షమాపణలు చెప్పాలి.మన ప్రవర్తన తప్పు అని గ్రహించినప్పుడు పశ్చాత్తాపపడటం, క్షమాపణ చెప్పడం నిజాయితీకి నిదర్శనం. తప్పు చేసినప్పుడు క్షమాపణ చెప్పడం నేర్చుకోవడం, అతిగా క్షమాపణ చెప్పడం మానుకోవడం నాయకత్వ లక్షణాన్ని మెరుగు పరుస్తుంది. అంతేగాని, జవాబుదారీ తనాన్ని విస్మరించేదిగా వుండకూడదు. 'తప్పు చేస్తున్న వాళ్ల చరిత్రలు పవిత్రమైతే, తప్పు చెల్లించేందుకేబాధా లేదు' అంటారు రచయిత సాధు సుబ్రహ్మణ్య శర్మ. ఏ రంగంలోనైనా పొరబాటు నిర్ణయం తీసుకున్నప్పుడు హృదయపూర్వకంగా క్షమాపణలు చెప్పడం అంటే బాధ్యతాయుతమైన నాయకత్వ పటిమను నిరూపిస్తుంది. చిత్తశుద్ధి లోపించినప్పుడు ఒకే మాట ఎన్నిసార్లు చెప్పినా%ొ% దానికి విలువ వుండదు.

# వరద ప్రాంతాల్లో రీచార్జ్ గడువు పెంపు : ఎయిర్‌టెల్

హైదరాబాద్ :

వరద ప్రభావిత ప్రాంతాల్లో తమ ఖాతాదారులకు మద్దతుగా నిలువాలని టెలికం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ క్లిష్ట సమయంలో తమ ప్రీపెయిడ్ ఖాతాదారులకు వ్యాలిడిటీ ముగిసిన, రీఛార్జ్ చేయలేని కస్టమర్‌లు అదనంగా నాలుగు రోజులు అపరిమిత కాలింగ్‌తో పాటు రోజుకు 1.5 జిబి ఉచిత మొబైల్ డేటాను అందిస్తున్నట్లు పేర్కొంది. పోస్ట్ పెయిడ్ ఖాతాదారులు బిల్లు చెల్లింపు గడువు తేదీలను 7 రోజులు




# హెచ్‌ఎస్‌బిసి ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

HSBC Mutual Fund

ముంబయి :

హెచ్‌ఎస్‌బిసి మ్యూచువల్ ఫండ్ కొత్తగా ఎక్స్‌పోర్ట్ ఆపర్చునిటీస్ ఫండ్‌ను ప్రారంభించనున్నట్లు పేర్కొంది. ఇది సెప్టెంబర్ 5న తెరువబడి.. 2024 సెప్టెంబర్ 19న ముగుస్తుందని తెలిపింది. ఇందులోని ఫండ్స్‌ను ఎగుమతిలో నిమగ్నమైన లేదా ప్రయోజనం పొందాలని భావిస్తున్న కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీల్లో పెట్టుబడిగా పెట్టనుంది. ఈ పథకం నిఫ్టీ 500 టోటల్ రిటర్న్ ఇండెక్స్‌ను ట్రాక్ చేస్తుందని తెలిపింది.

# వరద బాధిత కస్టమర్లకు ఉచిత సేవలు

## నిస్సాన్ మోటార్స్ వెల్లడి

హైదరాబాద్ :

దేశంలోని వివిధ ప్రాంతాల్లో వరదల వల్ల నష్టపోయిన వినియోగదారుల కోసం ప్రత్యేక సహాయక చర్యలు అందిస్తున్నట్లు నిస్సాన్ మోటార్ ఇండియా తెలిపింది. వరదలతో సతమవుతున్న కంపెనీ వినియోగదారులకు ఉచితంగా తమ వాహనాల కోసం రోడ్‌సైడ్ అసిస్టెన్స్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించింది. ప్రత్యేకంగా నిస్సాన్ హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. వరదల్లో చిక్కుకున్న వాహనాలను సమీపంలోని కంపెనీ సర్వీస్ వర్క్‌షాప్‌కు తీసుకెళ్లడానికి వీలుగా ఉచిత రోడ్‌సైడ్ అసిస్టెన్స్ సేవలను ప్రారంభించినట్లు తెలిపింది. దాంతోపాటు బీమా వాహనాలకు క్లెయిమ్ ప్రాసెస్ ఫీజు రూ.1000 మినహాయించినట్లు పేర్కొంది.




# ప్రత్యమ్నాయ ఇంధన వాహనాలపై దృష్టి పెట్టాలి : మంత్రి నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ :

పెట్రోల్, డీజిల్ కార్ల వినియోగాన్ని తగ్గించాలని రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వాహనాలను ఉపయోగించాలని సూచించారు. ఫ్లెక్స్ ఫ్యూయెల్ వాహనాలపై జిఎస్‌టిని 12 శాతానికి తగ్గించాలన్నారు. శిలాజ ఇంధనాల దిగుమతిని తగ్గించి, జీవ ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. దీని కోసం వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రుల మద్దతు అవసరమని తెలిపారు. ఫ్లెక్స్ ఫ్యూయెల్ వాహనాలు ఒకటి కంటే ఎక్కువ రకాల ఇంధనంతో లేదా మిశ్రమంతో నడుస్తుంది. అంటే పెట్రోల్ మరియు ఇథనాల్ లేదా మిథనాల్ మిశ్రమం. ఇది పెట్రోల్ దిగుమతులను తగ్గిస్తుంది. తద్వారా దేశ ఆర్తిగా పరిస్థితి మరింత మెరుగుపడుతుందన్నారు. హీరో, బజాజ్ వంటి ద్విచక్ర వాహన తయారీ సంస్థలు భారత్‌లో తయారు చేసే బైక్‌లలో 50 శాతం ఎగుమతి చేస్తున్నాయని గడ్కరీ చెప్పారు. జీవ ఇంధనం కోసం మనం మంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉంటే.. ఎగుమతులు 10 నుండి 20 శాతం వరకు పెరుగుతాయని అంచనా వేశారు.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# భారీగా పెరిగిన వ్యక్తిగత రుణాలు

### జులై ముగింపు నాటికి 14% వృద్ధి

### గృహ రుణాల డిమాండ్‌లో తగ్గుదల


### క్రెడిట్ కార్డు అప్పులు రూ.2.8 లక్షల కోట్లు

ముంబయి :

కుటుంబ భారాలను అధిగమించడానికి వ్యక్తిగత రుణాలపై ఆధారపడటం భారీగా పెరిగింది. ఏడాదికేడాదితో పోల్చితే 2024 జులై ముగింపు నాటికి వ్యక్తిగత రుణాల్లో ఏకంగా 14 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. మొత్తంగా బ్యాంకింగ్ రుణాల్లో ఈ విభాగం వాటా ఏకంగా ఒక్క శాతానికి చేరిందని ఆర్‌బిఐ గణంకాలు వెల్లడించాయి. వ్యక్తిగత రుణాలతో పోల్చితే బంగారం రుణాలు ఏకంగా 39 శాతం పెరిగడం గమనార్హం. ఆహారేతర రుణాల్లో వ్యక్తిగత రుణాల వాటా అత్యధికంగా 32.9శాతంగా ఉంది. ఆ తర్వాత సర్వీసెస్ వాటా 27.4శాతం, ఇండస్ట్రీస్ 22.2శాతం, వ్యవసాయం, సంబంధిత కార్యకలాపాల వాటా 12.8శాతంగా నమోదయ్యింది. ఇక క్రెడిట్ కార్డుల బకాయిలు జులై చివరి నాటికి భారీగా ఎగిశాయి. కాగా.. బ్యాంకుల మొత్తం రుణాల్లో వీటి వాటా కేవలం ఒకశాతం మాత్రమే. వార్షిక ప్రాతిపదికన క్రెడిట్ కార్డు రుణాలు 22శాతం వద్ధితో రూ.2.8లక్షల కోట్లకు ఎగిశాయి.వాస్తవానికి బంగారంపై రుణం వెంటనే అందుబాటులో ఉంటుంది. మరోవైపు వ్యవసాయ రంగ రుణాల్లో 18.1 శాతం పెరుగుదల ఉంది. అన్ని రంగాలకు కలిపి మొత్తం రుణాలు రూ.21.6 లక్షల కోట్లకు చేరాయి. పరిశ్రమలకు ఇచ్చే రుణాలు 13.7శాతం పెరిగాయి. గృహ రుణాలకు డిమాండ్ అతి తక్కువగా ఉంది. ఈ రంగం రుణాల్లో 12.8శాతం మాత్రమే పెరుగుదల చోటు చేసుకుంది. కాగా.. గృహ రుణాల మొత్తం పరిమాణం ఇప్పుడు రూ.28 లక్షల కోట్లు దాటిందని ఆర్‌బిఐ వెల్లడించింది. ప్రజలు ఎక్కువగా గంటల వ్యవధిలో లభించే రుణాల వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపింది.

### 97.96 శాతం చేరిన రూ.2వేల నోట్లు

చలామణిలోని రూ.2వేల నోట్లు ఇప్పటి వరకు 97.96 శాతం బ్యాంక్‌లకు చేరాయని ఆర్‌బిఐ వెల్లడించింది. ఇంకా రూ.7,261 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని పేర్కొంది. 2023 మే 19న రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బిఐ స్పష్టం చేసింది.



## జిల్లాలో కానరాని హైడ్రా..





నీలగిరి వార్త ప్రతినిధి అనిల్ భగత్:

రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపుతున్న హైడ్రా కార్యకలాపాలు మంచిర్యాల జిల్లాలో పెరు సైతం వినిపించకపోవడంలో అంతర్యం ఏమిటో అని ప్రశ్నలు జిల్లా ప్రజల నుంచి ఉత్పన్నమవుతున్నాయి. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో అజాయ్ స్పాట్స్ చవ్రస్థాలో పొట్ట పోసుకుంటున్నా చిరు వ్యాపారులకు ఇటీవల జీవనోపాధి లేకుండా చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన వెనుక ప్రధాన రాజకీయ పార్టీ నేత స్థానిక వ్యాపారిని పది లక్షల రూపాయలు ఇవ్వాలంటూ హుకుం జారిచేసినట్లు వినకపోవడంతో కూల్చివేత ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా తన అధికార బలంతో గతంలో చెరువు స్థలంలో ఇళ్లు నిర్మించినట్లు బహిరంగ ఆరోపణలు లేకపోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో పనిచేస్తున్న హైడ్రా జిల్లాలో కబ్జాకు గురైన చెరువులను, స్థలాలను గుర్తించి ప్రక్షాళన చేసే విధంగా హైడ్రా బృందానికి స్వేచ్ఛ ఉందా అని స్థానికంగా అడిగేవారు అత్యధికంగా కనిపిస్తున్నారు. మరోవైపు మందమర్రి పట్టణంలోని జాతీయ రహదారి సమీపంలో ఊరు మందమర్రి, మామిడి గూడెం మార్గంలో ఉన్న చెరువు స్థలాన్ని స్థానిక రాజకీయ పార్టీల నాయకులు కబ్జా చేసి సామాన్య ప్రజలకు అంటగట్టారు. మరికొందరు కబ్జాదారులు తమ పలుకుబడిని ఉపయోగించి ఇష్టానుసారంగా భవంతులు నిర్మించారు. చెరువు స్థలం కబ్జా చేసిన వ్యక్తులు రాజకీయ నాయకులు కావడంతో హైడ్రా అటువైపు కన్నెత్తిచూస్తోందా లేక కన్నుగీటుతుందా అంటూ ప్రశ్నిస్తున్నారు ప్రజలు..

## ఉద్యోగ విరమణ అధికారులకు సన్మానం.

### కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కను అందజేశారు..

నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్, అనిల్ భగత్:

మందమర్రి ఏరియా సింగరేణి సివిల్ కార్యాలయ డిప్యూటీ సూపరింటెండెంట్ బండారి రాజేందర్, జెఈ వెంకటేశ్వరరావుల ఉద్యోగ విరమణ సందర్భంగా సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అండ్ ఓనర్స్





అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ ముఖ్య గౌరవ అధ్యక్షులు పరంధాం కుమార్, గౌరవ అధ్యక్షులు టి.తిరుపతి రెడ్డి, అధ్యక్షుడు బర్ల నాగమల్లేష్, ఆధ్వర్యంలో బుధవారం సివిల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ కార్యాలయంలో వేదికను ఏర్పాటు చేశారు. బండారి రాజేందర్, జెఈ వెంకటేశ్వరరావులకు పూలదండలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన అధికారులతో తమకు ఉన్న అనుభవాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమను సన్మానించిన సివిల్ కాంట్రాక్టు అసోసియేషన్ సభ్యులకు తోటిఉద్యోగులు అందరికీ తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుంటి రవీందర్, ప్రధాన కార్యదర్శి బర్ల చంద్రశేఖర్, కోశాధికారి సిహెచ్ శ్రీనివాస్, ఇతర కార్యవర్గ సభ్యులు, సివిల్ కాంట్రాక్టర్స్ తో పాటు సివిల్ డివైఎస్ ఈ శ్రీధర్, జెఈ దేవకుమార్, సివిల్ సూపర్వైజర్లు, సివిల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్మిక హక్కుల నేత కొమురయ్య వర్ధంతి

### సింగరేణి ఉద్యమ సూరీడు.. సెప్టెంబర్ 5న 28వ వర్ధంతి..

సింగరేణి కార్మికుల హక్కుల ఉద్యమ నేత మనుబోతుల కొమరయ్య వర్ధంతి సెప్టెంబర్ 5వ తేదీన జరగనున్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నేటి భద్రాద్రి కొత్తగూడెంలో సింగరేణి గనుల పుట్టినిల్లు ఇల్లందులో 1928 జూన్ 12న మనుబోతుల కొమురయ్య జన్మించారు. ప్రాథమికవిద్య అభ్యసిస్తున్న సమయములోనే వామపక్ష సాహిత్యం కరపత్రాలు చదివి, బొగ్గు గని కార్మికుల కష్టాలను కళ్లారా చూసి చలించి పోయారు. 1940 సంవత్సరంలో కొత్తగూడెం మెయిన్ వర్క్ షాప్ నందు టర్నర్ గా తన ఉద్యోగ ప్రస్థానం కొనసాగిస్తూ ఆనాటి కార్మిక సంఘ నాయకులు దేవురి శేషగిరిరావు మగ్దుమ్ మొయినద్దీన్, రాజ బహదూర్, కేఎల్ మహేంద్రలతో కలిసి అనేక పోరాటాలు చేశారు. 1942 మే 1న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి స్థాపించిన వారిలో కోమురయ్య ఒకరు. సింగరేణి కార్మికుల హక్కులతో పాటు నిజాం రాజుకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొని 1947 నుంచి 1948 వరకు జైలు జీవితం గడిపారు. దాదాపు 44 సంవత్సరాలు ఏకాదాటిగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసే తన ఇంటిపేరు యూనియన్ కోమురయ్యగా కార్మికుల మదిలో నిలిచిపోయారు. సింగరేణిలో కాంట్రాక్టీ కరణ రద్దు, మహిళలు పిల్లలను బొగ్గు బావుల్లో పనిచేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. యాజమాన్యంతో పోరాడి కాంట్రాక్టీ కరణ వ్యవస్థ రద్దు మహిళలను పిల్లలను భూగర్భగనుల్లో పని చేయకుండా ఉపరితలంలో పని కల్పించారు. 1946లో రేగా కమిటీ, 1949లో జాదవ్ కమిటీ, 1956లో మజుందర్ కమిటీ, 1989లో లేబర్ ఆపిలేట్స్, 1960లో దాస్ గుప్తా అవార్డు కమిటీ సభ్యునిగా ఉంటూ 1967లో కోల్ వేజ్ కమిటీ, 1973లో మొదటి జే బి సి ఐ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. కోల్ వేజ్ బోర్డు నెగోషియేషన్ కమిటీ ద్వారా 1 జనవరి 1975 నుండి దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులకు మొదటిసారిగా వేజ్ బోర్డు అమలుపరిచి జీతాలు పెంచారు. మొదటి వేజ్ బోర్డ్ నుంచి ఆరవ వేజ బోర్డ్ 1996 వరకు సింగరేణి నుంచి శాశ్వత వేజ్ బోర్డ్ సభ్యునిగా ఉండి ఇంక్రిమెంటు, ఎల్టిసి, ఎల్ ఎల్టిసి, క్యాడర్ స్కీం, సాధించిన నాయకుడు మనుబోతుల కొమురయ్య అలియాస్ పోస్ట్ ఆఫీస్ కోమరయ్య. 1974లో రఘునాథ్ రెడ్డి అవార్డు ప్రకారం కోలిండియా కార్మికుని కంటే సింగరేణి




కార్మికులకు ఒక కేటగిరి అదనంగా సాధించడం కోల్డ్ పిల్లర్ లకు మైన్ అవేరేజ్ మైనింగ్ స్టాఫ్ కు అదనపు ఇంక్రిమెంట్ కొమురయ్య పోరాట ఫలితమే. 1976లో దేశం ఎమర్జెన్సీ రోజుల్లో సింగరేణి డిస్మిస్ చేసిన వందలాది మంది కార్మికులను మరల కంపెనీలో పని ఇప్పించారు. కార్మికుడు మరణిస్తే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించారు. మైనింగ్ స్టాఫ్ కు చార్జర్ అలవెన్స్ ట్రేడ్స్ మెన్ లకు క్యాడర్ క్లరకల్ సిబ్బందికి గ్రేడ్స్ ఇంక్రిమెంట్లు ఇప్పించారు. ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం 55 సంవత్సరాలకు రిటైర్మెంట్ ఉత్తర్వులను సింగరేణి కార్మికులకు అమలు నిరోధించారు. 1981 జనవరిలో కోలిండియాలో లేనివిధంగా సింగరేణి యాజమాన్యంతో జరిగిన ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాల ముందే కార్మికుడు వాలంటరీ రిటైర్మెంట్ కోరినచో, కుటుంబంలో ఒకరికి వారసత్వ ఉద్యోగాలు ఇప్పించిన కార్మిక నాయకుడు. అలాగే కార్మికుడు మరణించినా, మెడికల్ అన్ఫిట్ అయిన వారి కార్మికుల పిల్లలకు వారి తండ్రి క్వార్టర్ ఇప్పించారు. కార్మికుడు రిటైర్మెంట్ అయిన తర్వాత ఎటువంటి ఉపాధి ఆదాయం లేకపోవడంతో సింగరేణి కార్మికుడు బిచ్చగాడిగా ట్రైన్లలో, బస్టాండ్లలో బిచ్చమెత్తుకోవడం చూసి చలించిపోయి ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ ఇచ్చినట్లుగా బొగ్గు గని కార్మికులకు కూడా పెన్షన్ (3వ బెన్ఫిట్ గా) ఇప్పించి చరిత్రలో నిలిచిపోయారు. 1990 సంవత్సరంలో సింగరేణి వ్యాప్తంగా డిపార్టుమెంటులలో పనిచేస్తున్న దాదాపు 1800 మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయించారు. 1992 సంవత్సరంలో సింగరేణి నష్టాలు వాటిల్లి ఖాయిల పరిశ్రమగా మూసివేసే దిశలో ఉన్నప్పుడు సంస్థ ఉంటేనే కార్మికులు వారి హక్కులు సౌకర్యాలు ఉంటాయని హక్కులతో పాటు సంస్థ మనుగడ కూడా ముఖ్యమని కార్మికులను చైతన్య పరిచారు, సంస్థను లాభాల్లోకి తెప్పించిన కార్మిక నాయకుడు. బొగ్గు గని కార్మికుల సమస్యలే కాకుండా ఇతర పేపర్ స్టీల్ సిమెంటు విద్యుత్ రంగ పరిశ్రమలలో యూనియన్ స్థాపించి మెరుగైన వేతన



ఒప్పందలకు ఎనలేని కృషి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏఐటియుసి ఉపాధ్యక్షుడిగా జాతీయ ఏఐటియుసి కార్యవర్గ సభ్యునిగా ఇండియన్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షునిగా జాతీయస్థాయి నాయకునిగా ఎదిగారు. చివర్లో ఆయన అనారోగ్యంతో ఉండి కూడా 1996 సెప్టెంబర్ 6 నుండి కొత్తగూడెంలో నిరాహార దీక్షకు కార్మికులను సన్నద్ధం చేసి, ఇంటికి వచ్చిన రోజు 1996 సెప్టెంబర్ 5న తుది శ్వాస వదిలారు. ఆయన మరణించి 28 సంవత్సరాలు గడిచినను బొగ్గు గని కార్మికుల హృదయాల్లో పెన్షన్ ప్రదాతగా యూనియన్ కోమరయ్యగా చిరస్థాయిగా ఉండిపోయారు. హక్కుల కోసం పోరాటం ఎంతముఖమో, సంస్థ మనుగడ కూడా అంతే ముఖ్యమని కొత్త నిర్వచనం ఇచ్చారు. ఈ కారణంగానే సింగరేణి నష్టాల నుంచి లాభాల వైపు మళ్ళిందని చెప్పవచ్చు.

పోతుల పరంధాం కుమార్
సీనియర్ జర్నలిస్టు
9705346713.

# ప్రభుత్వం మారినా పోలీసుల తీరు మారలేదు

### ఎమ్మెల్యేనే గుర్తించకపోతే..రక్షణ ఎలా కల్పిస్తారు

### పోలీసుల తీరుపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశా

### ఎమ్మెల్యే వేముల వీరేశం ఆగ్రహం

హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి

ప్రభుత్వం మారినా పోలీసుల తీరు మారలేదని ఎమ్మెల్యే వేముల వీరేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఉన్న పోకడలనే పోలీసులు ఇంకా కొనసాగిస్తున్నారన్నారు. నల్గొండ జిల్లాలో ఒకరిద్దరు పోలీసు అధికారులు ఇంకా గత ప్రభుత్వంలో ఉన్నట్టే ఉన్నారన్నారు. 'మమ్మల్ని గుర్తు పట్టనివారు మాకు ఎలాంటి రక్షణ కల్పిస్తారు. ప్రోటోకాల్ పాటించని అధికారులను పిలిచి విచారణ చేస్తానని స్పీకర్ చెప్పారు. దళిత ఎమ్మెల్యేలపై మాత్రమే కాదు ఏ ప్రజాప్రతినిధికి కూడా ఇలా కావద్దు. పోలీసు అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు ఫిర్యాదు చేశానని ఎమ్మెల్యే తెలిపారు. ఆగష్టు 30 వ తేదిన జరిగిన సమావేశంలో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 94, 19 ప్రకారం తనను అవమానించినందుకు డీసీపీ, ఏసీపీలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రోటోకాల్ నిబంధనల్ని తుంగలో తొక్కడం సరికాదన్నారు. నాపై మాత్రమే కాదు, ఏ ప్రజాప్రతినిధులపై ఇలా జరగకూడదు. గత ప్రభుత్వంలో అనేక హింసను, అవమానాలను ఎదుర్కున్నాం. అధికారులు కొందరు శత్రువుల ముందు మమ్మల్ని బలహీన పరిస్తున్నారు. డీసీపీ, ఏసీపీ తప్పు చేసి కానిస్టేబుల్స్‌పై చర్యలు తీసుకుంటే ఎలా? అంటూ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రశ్నించారు. కాగా.. నాలుగు రోజుక్రితం ప్రభుత్వ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను పోలీసులు గుర్తుపట్టకపోవడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన నిమిత్తం మంత్రులు సహా ఉమ్మడి నల్గొండ జిల్లాకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆగస్టు 30న భువనగిరికి వెళ్లారు. ఈ క్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి చేదు అనుభవం ఎదురైంది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగస్టు 30న భువనగిరిలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. వారంతా ప్రత్యేక హెలికాప్టర్‌లో భువనగిరికి చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్దకు చేరుకోగానే మంత్రులకు స్వాగతం పలికేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు క్యూ కట్టారు. అయితే వారికి స్వాగతం పలికేందుకు హెలీప్యాడ్ వద్దకు వెళ్లిన వేముల వీరేశాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే.. పోలీసులకు కామన్ సెన్స్ ఉండదా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను గుర్తుపట్టే స్థాయిలో పోలీసులు లేరా? అంటూ ఆగ్రహించారు. చివరకు తాను ఎమ్మెల్యేలను అని పోలీసులకు చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. . ఈ అవమానంతో వీరేశం అక్కడి నుంచి అలిగి వెళ్లిపోవాలనుకున్నారు. అక్కడే ఉన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కలగజేసుకుని సముదాయించే ప్రయత్నించారు. నేతలు చెప్పినా వినకుండా అలకబూని అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# కంగనా రనౌత్ 'ఎమర్జెన్సీ' మూవీకి కష్టాలు

### సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశించలేం

### స్పష్టం చేసిన బాంబే హైకోర్టు

ముంబై, నీలగిరి వార్త ప్రతినిధి

కంగనా రనౌత్ 'ఎమర్జెన్సీ' మూవీకి కష్టాలు తప్పడం లేదు. సిక్కు సంస్థలు పెద్ద ఎత్తున ఈ సినిమాని వ్యతిరేకిస్తున్నాయి. విడుదల చేయొద్దని డిమాండ్ చేస్తున్నాయి. ఈ వివాదం కాస్త బాంబే హైకోర్టు వరకూ వెళ్లింది. కోర్టులో అయినా ఊరట వస్తుందని ఆశించిన కంగనా రనౌత్‌కి ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటికే మధ్యప్రదేశ్ హైకోర్టులో ఈ వివాదం కొనసాగుతోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌కి సెన్సార్ సర్టిఫికేట్ జారీ చేయాలని చెప్పలేమని మధ్యప్రదేశ్ కోర్టు తేల్చి చెప్పింది. ఇప్పుడు బాంబే హైకోర్టు కూడా ఇదే విషయం స్పష్టం చేసింది. మధ్యప్రదేశ్ కోర్టు తీర్పుని ఉల్లంఘించి సర్టిఫికేట్ ఇవ్వాలని ఆదేశించలేమని వెల్లడించింది. సెప్టెంబర్ 18వ తేదీలోగా ఈ సినిమాపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నాయో చెప్పాలని సెన్సార్‌బోర్డ్‌కి తేల్చి చెప్పింది. ఈ సినిమాకి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్న బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా ఈ విచారణ జరిగింది. ఇద్దరు సభ్యులతో కూడిన ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితం ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమాని కంగనా రనౌత్ డైరెక్ట్ చేశారు. ప్రొడ్యూసర్ కూడా ఆమే. సెప్టెంబర్ 6వ తేదీనే సినిమా విడుదల కావాల్సి ఉన్నా సిక్కు సంఘాల ఆందోళనలతో వాయిదా పడుతూ వస్తోంది. సిక్కులను చూపించిన విధానం అభ్యంతరకరంగా ఉందని, చరిత్రను మార్చే ప్రయత్నం చేస్తున్నారని మండి పడుతున్నాయి ఆ సంఘాలు. ఈ క్రమంలోనే బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వాలని తాము ఆదేశించ లేమని తేల్చి చెప్పింది. మధ్యప్రదేశ్ హైకోర్టు కూడా సినిమాలోని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని సెన్సార్ బోర్డ్‌కి సూచనలు చేసింది. 'ఇలాంటి విషయాల్లో ఓ కోర్టు అభిప్రాయాన్ని మరో కోర్టు విభేదించడం సరికాదు. పిటిషనర్లు కోరుకున్న విధంగా ఈ సినిమాకి సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వాలని మేం బోర్డ్‌ని ఆదేశించలేం. అలా అని ఈ పిటిషన్‌ని పక్కన పెట్టడం లేదు. అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోవాలని మాత్రం ఫిల్మ్ సర్టిఫికేషన్ బోర్డ్‌కి చెప్పగలం అని బాంబే హైకోర్టు వ్యాఖ్యానించింది.ఎంతో డబ్బు ఖర్చు పెట్టి సినిమాలు తీస్తారని, ఇలాంటి వివాదాలను గాలికి వదిలేయడం సరికాదని వ్యాఖ్యానించింది బాంబే హైకోర్టు. సీబీఎఫ్‌సీకి కొంత గడువు ఇచ్చింది. వినాయక చవితిని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఈ సమస్యని తేల్చాలని సూచించింది. ఈ విషయంలో ఇంకా ఆలస్యం చేయడం సరికాదని స్పష్టం చేసింది. ఇంత జరిగినా కంగనా రనౌత్ మాత్రం తనకు అనుకూలంగా పోస్ట్ పెట్టుకున్నారు. సినిమాకి సెన్సార్ చేయకపోవడాన్ని బాంబే హైకోర్టు తప్పుబట్టిందని అర్థం వచ్చేలా పోస్ట్ పెట్టారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త



తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 05-09-2024



## పీఎం జన్మన్ పథకాల గురించి చెంచు గిరిజనులకు అవగాహన సదస్సు





**నీలగిరి వార్త పెద్ద దోర్నాల:**

పెద్ద దోర్నాల మండలం బోడె నాయక్ తండా, గ్రామ పంచాయతీ పరిధిలోని మర్రిపాలెం చెంచుగూడెం నందు ఐటీడీఏ ఎన్ఆర్ఈజీఎస్ సాంకేతిక సహాయకులు షేక్ లాల్ అహ్మద్ ఆధ్వర్యంలో బుధవారము పీఎం. జన్మన్ కార్యక్రమం జరిగింది. షేక్ లాల అహ్మద్ మాట్లాడుతూ పీఎం జన్మన్. కింద రావలసినటువంటి పథకాలను సర్వే నిర్వహించి వారికి అందే విధంగా చూస్తామని తెలియజేయడమైనది. చెంచు గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలన్నీ కూడా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పీఎం జన్మన్ పథకం కింద సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ వెలుగు కోఆర్డినేటర్ కొండే పోగు.మోహన్ రావు.జూనియర్ సాంకేతిక సహాయకులుఎం.వెంకటేశ్వర్లు, మరిపాలెం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.కనకయ్య, మరిపాలెం చెంచుగూడెం మహిళలు, పురుషులు తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గిరిజనుల సమస్యలు, పరిష్కరించేందుకు కృషి చేస్తా

**మార్కాపురం డీఎఫ్ఓ అప్పవు**



**నీలగిరి వార్త పెద్ద దోర్నాల:**

చెంచు గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా మార్కాపురం డీఎఫ్ఓ అప్పవు అన్నారు. ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం, కే వెంకటేశంలు మార్కాపురం డిఎఫ్ఓ కార్యాలయం నందు డిఎఫ్ అప్పవు ను మర్యాదపూర్వకముగా కలిసి దోర్నాల మండలం పెద్దారుట్ల చెంచు గిరిజనుల సమస్యలను పరిష్కరించాలంటూ విన్నత పత్రాన్ని బుధవారం అందజేశారు. స్పందించిన డిఎఫ్ఓ అప్పవు మాట్లాడుతూ గత సంవత్సరము నుండి చెంచు గిరిజనులకు పునర వాసం నాకు కేంద్ర ప్రభుత్వము నుండి రావలసిన సహాయాన్ని చెంచులకు అందే విధంగా చూస్తానన్నారు.చెంచు గిరిజన యువతి యువకులకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్థిక సహాయము అందే విధంగా చూస్తామని తెలిపారు. ఇప్పటికీ చెంచులు కొంతమంది ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. యువతి, యువకులకు ఉపాధి హామీ కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. డీఎఫ్ఓ అప్పవు ను కలిసిన వారు కుడుముల. భ్రమరాంబ లక్ష్మీదేవి, కన్న.గంగయ్య,వీరమ్మ,సువార్త.లింగయ్య. చెంచు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణంలా మారిన ప్రభుత్వ పాఠశాల








**ముదిగొండ నీలగిరి ప్రతినిధి సెప్టెంబర్4.**

మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎటువైపు చూసిన మద్యం సీసాలతో కలకల్లాడుతుంది. పాఠశాలలో చదువుకున్న వారే పాఠశాలలో ఇలాంటి పనులు చేస్తున్నారని పాఠశాల చుట్టుపక్కల ఉన్న ప్రజల సమాచారం. రాత్రి సుమారు 11 ,12 గంటల దాకా కూడా మాకు నిద్ర ఉండటం లేదని చుట్టుప్రక్కల ప్రజలు తెలియజేస్తున్నారు. పాఠశాలలో ఇప్పుడు చదువుకునే విద్యార్థులు ఎటువైపు అడుగు వేయాలన్న బయపడుకుంటూ, బిక్కుబిక్కుమంటూ అడుగులో అడుగు వేసుకుంటూ రోజులు గడుపువేస్తున్నారు.ఇప్పటికైన దయచేసి ఈ విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు గమనించి ఒకవైపు విద్యార్థులకు,మరో వైపు చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అలాగే పాఠశాలలో చట్టవిరుద్ధమైన పనులు చేసే వారిని గమనించి కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## మట్టి వినాయకులనే ప్రతిష్టించాలి.. మట్టి వినాయకులను పూజించాలి

**ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆర్డీవో శ్రీరాములు ,డి.ఎస్.పి గిరిబాబు మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ**

**దేవరకొండ పురపాలకలో ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ**

**రసాయన వినాయకులుతో నీటి కాలుష్యం**

**వాడవాడలో వినాయకుల పంపిణీ చేస్తాం**

**మున్సిపల్ చైర్మన్, కమిషనర్**

**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**







**దేవరకొండ నీలగిరి వార్త**

పర్యావరణంతో పాటు పశుపక్షాదులు సైతం రసాయన వినాయకుల వల్ల నీటి కాలుష్యం జరిగి మానవాళితోపాటు పక్షపక్షాదులకు సైతం పెనుముప్పు వాటిల్లే అవకాశం ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ పురపాలక ఆధ్వర్యంలో బుధవారం పురపాలక కార్యాలయంలో ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ ఆర్డీవో శ్రీరాములు కమిషనర్ భాస్కర్ రెడ్డి కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులతో కలిసి ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపాలిటీ ద్వారా ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తుందని తెలిపారు. రసాయనలతో కూడిన వినాయకులను నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా పక్షులు, పశువులు తోపాటు మానవాళి సైతం నీరు త్రాగినట్లయితే ప్రాణాలు పోయే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మట్టి వినాయకులను ప్రోత్సహించేందుకు స్వచ్ఛంద సంస్థలు మేధావులు మండప నిర్వాహకులు మహిళలు యువజన సంఘం నాయకులు ముందుకు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ, సీఐ నరసింహులు, తాసిల్దార్ సంతోష్ కిరణ్ ,కమిషనర్ భాస్కర్ రెడ్డి, దేవరకొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, కౌన్సిలర్లు పొన్నబోయిన భూదేవి సైదులు కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్, పులిజాల లక్ష్మీ శ్రీనివాస్, చిత్రం శ్రీవాణి ప్రదీప్ ,జయప్రకాష్ నారాయణ గాజుల మురళి,,కోఆప్షన్ సభ్యులు ఆర్డీలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ పట్టణంలో పర్యటించిన జిల్లా కలెక్టర్











**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బాన్సువాడ పట్టణంలో పర్యటించి సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో బాన్సువాడ డివిజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారానే చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి ప్రభుత్వం మీరు శ్రద్ధగా చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించిందని 10వ తరగతి ఫలితాల్లో100%రిజల్ట్‌తో10/10జిపిసాధించాలని సూచించారు.

అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులు చదువుల చురుగ్గా ఉండేలా బోధన జరగాలని, మెనూ ప్రకారం ఆహారం అందించాలని, ఎల్లప్పుడూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు, హాస్టల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. పోటీ ప్రపంచంతో పోటీపడేలా క్రమశిక్షణతో చదవాలని విద్యార్థినిలకు సూచించారు.

బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. స్కానింగ్ రూమ్, ప్రసూతిగదిని పరిశీలించి ఆస్పత్రిలో అందుతున్న వైద్యసేవలపై పై రోగులతో ఆరా తీశారు. అదిక వర్షాల వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండి జ్వరంతో ఆస్పత్రి వచ్చే ప్రతి ఒక్కరికి రాపిడ్ ఫీవర్ టెస్ట్ నిర్వహించి అవసరమైతే ఎలీసా టెస్ట్ చేసి నిర్ధారణ అయితే వెంటనే డెంగీ ట్రీట్మెంట్ అందించాలని అన్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్స్పైరీ అయిన మందులను ఎట్టిపరిస్థితుల్లో వాడకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. మండల లెవెల్ స్టాక్ పాయింట్ ను సందర్శించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టాక్ వివరాలు మాన్యువల్‌గా మరియు ఆన్లైన్లో ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలని ఇన్చార్జిని ఆదేశించారు.

కల్కి చెరువును సందర్శించి చెరువు నిర్వహణ సక్రమంగా చేయాలని, వర్షాలతో కొంచెం చెడిపోయిన వాకింగ్ ట్రాక్ ను సరిచేయాలని, చెరువు కట్ట పైన సందర్శకులు సౌకర్యవంతంగా కూర్చొని చెరువు అందాలను వీక్షించేలా ఏర్పాటు చేయాలని, పార్కులో పిచ్చి మొక్కలం తొలగించి ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పట్టణ ప్రజలకు ఆహ్లాదం పంచేలా సుందరంగా ఉంచాలని బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాన్సువాడ డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి అధిక వర్షాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరదలతో దెబ్బతిన్న వంతెనలు కాజ్ వేలు, లో లెవెల్ వతెనలు మరియు రహదారులను పరిశీలించి దెబ్బతిన్న వాటి మరమ్మత్తు కొరకు వెంటనే నివేదికలు పంపించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. వర్షాల వలన భూమి చిత్తడిగా మారి, నీరు నిలువ ఉండి దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను వ్యాపింపచేస్తాయి కాబట్టి గ్రామాలు మరియు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించి నీరు నిలువ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, డ్రైనేజీలను శుభ్రం చేయాలని పంచాయతీ మరియు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అధిక వర్షాలతో వంగిన విద్యుత్ స్తంభాలను, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను, లూస్ అయిన విద్యుత్ వైర్లను సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారుల ఆదేశించారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే స్పందించి వైద్య సేవలు అందించాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. చెరువులు, కుంటలు పరిశీలించి అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని, పోచారం ప్రాజెక్టు నుంచి నీటిని వదిలేటప్పుడు కింది గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో, మున్సిపల్ ఇంజనీర్ల మున్సిపాలిటీలో త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించాలని, క్లోరినేషన్ చేయాలని, కాచి చల్లార్చిన నీటిని ప్రజలు తాగేలా విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్, అండ్ పబ్లిక్ హెల్త్ అధికారులు ఆదేశించారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న మరియు కూలిపోయిన ఇండ్ల వివరాలను సేకరించి నివేదిక అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడిని అధిగమిస్తేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**సైకియాట్రిస్ట్ డా.రమణ**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

విద్యార్థులు క్షణికావేశాలకు లోను కాకూడదని,మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని, మొబైల్ ఫోన్లకు బానిస కాకూడదని తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ కాలశాలల్లో ఏర్పాటు చేసిన మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డా.రమణ అన్నారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డా. రమణ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మానసికంగా బాగుంటేనే శారీరకంగా ఆరోగ్యంగా వుండవచ్చని, ఎటువంటి వ్యాధినైన జయించవచ్చని అన్నారు. అలాగే విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, తక్కువ మార్కులు వచ్చాయని సమాజంలో అవహేళనకు గురవుతున్నామని క్షణికావేశాలకు లోనయ్యి ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. భవిష్యత్తులో చాలా రకాల అవకాశాలు వస్తాయని అన్నారు. అంతేకాకుండా ఈ వయసులో మత్తుపదార్థాల జోలికి అస్సలు వెళ్లకూడదని, మొబైల్ ఫోన్ వినియోగం చేయకూడదని అవసరమైనంత మేరకు మాత్రమే కమ్యునికేషన్ లో భాగంగానే మొబైల్ వాడకం జరపాలని కానీ వాటికి బానిస కావద్దని సూచించారు. ఈ టీనేజీ వయస్సులో ప్రేమలకు తావిపోద్దని, అవి ఆకర్షణ మాత్రమేనని ఈ వయస్సులో వచ్చే కొద్దిపాటి ఆలోచనలు మాత్రమేనని ఆ ఆలోచనలను పక్కకు పెడుతూ చదువుపై దృష్టి పెట్టి లక్ష్యానికి చేరువ కావాలని అప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అంతకుముందు సోషల్ వర్కర్ డా.రాహుల్ మాట్లాడుతూ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మానసిక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం మానసిక సమస్యలపై అధిగమించేందుకు విద్యార్థులకు కౌన్సిలింగ్, మానసిక ఒత్తిడిని జయించే మార్గాలు, పరీక్షల సమయాల్లో విద్యార్థుల ప్రిపరేషన్ ప్రణాళికలపై కూలంకుషంగా వివరించారు. ఎవరైనా మానసిక ఆందోళనకు గురవుతే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంప్రదించవచ్చునని లేదా నేరుగా ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416కి కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకుంటూ మానసిక ఆరోగ్యం పై దృఢత్వాన్ని పెంచుకోవాలని తెలిపారు.హౌప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ యూసఫ్ హుస్సేన్, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శిరీష , అధ్యాపకులు శ్రీకాంత్, సంతోష్, సరస్వతీ, స్రవంతి, దివ్య, ప్రియదర్శిని, ఉమారాణి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు 700మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీమ్ ఆర్మీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బలరాం కంబ్లే నియామకం



**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన్న భీమ్ ఆర్మీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే, ఛత్రపతి సాహూజీ మహారాజ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ల భావ జాలాన్ని వ్యాప్తించడంతోపాటు, అణగారిన వర్గాల గొంతుని మరింత ప్రభావ వంతంగా వినిపించడంలో బీమ్ ఆర్మీ ముందుంటుందని, దేశ వ్యాప్తంగా బహుజన హితాయ బహుజన సుఖాయ విధానాలను మరింతగా స్పష్టమైన ఉద్యమ స్ఫూర్తితో బుడుగు, బలహీన వర్గాలకై డాక్టర్ బాబా సాహెబ్, మన్య శ్రీ కాన్షి రామ్ ఆలోచన విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి భీమ్ ఆర్మీ భారత్ (ఏక్తా మిషన్ ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా బలరాం కంబ్లే ను నియమించడమైనదని తెలంగాణ రాష్ట్ర బీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్టేపెన్, ఈశ్వర్ రెడ్డి, భీమ్ ఆర్మీ నాయకులు పాల్గొన్నారు.

## బడంపేట లక్షా బిల్వార్చన బిల్వ దళల విసర్జన చేసిన ఈ ఓ, అర్చకులు..





**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
కోహీర్ మండలం బడంపేట్ గ్రామంలోని శ్రీ రాచణ్ణ స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం ఉత్సవాల్లో నెల రోజుల పాటు నిర్వహించిన లక్ష బిల్వార్చన త్రిదళం బిల్వ పత్రాలతో పూజ నిర్వహించిన బిల్వాలను బుధవారం శ్రీశైలం లోని పరమ పవిత్రమైన పాతాళగంగ లో ఆలయ ఈ ఓ విభూతి శివరుద్రప్ప బిల్వాలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం లో దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది బస్వరాజ్ స్వామి, శివానంద్ స్వామి, భుజంగం , వీరాశైవ అర్చకులు జదీశ్వర్ స్వామి, బిచ్చయ్య స్వామి, శివ స్వామి, నరేష్ పూజలు నిర్వహించిన బిల్వాలు నిమజ్జనం చేశారు.

## అంగన్వాడి సెంటర్లో గ్రామ ఆరోగ్య పరిశుభ్రత మరియు పోషకాహార దినోత్సవం





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
పోషణ మాసంలో భాగంగా గ్రామ ఆరోగ్య పరిశుభ్రత మరియు పోషకాహార దినోత్సవం సందర్భంగా బోయినపల్లి అంగన్వాడీ సెంటర్ లో 0-5 సంవత్సరాల పిల్లల బరువులు తీసి పోషణ స్థితి గురించి తల్లులకు తెలియజేయటం జరిగినది గర్భవతులకు బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెప్పటం జరిగినది ఈకార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ నిర్మల హెల్త్ సూపర్ వైజర్ ఏఎన్ఎమ్ ఆశా అంగన్వాడీ టీచర్లు రజిత తదితరులు గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

వేములవాడ పట్టణం జాతర జాతర గ్రౌండ్‌లో వేములవాడ పట్టణంలోని జాత్రాగ్రౌండ్ అంగన్వాడి సెంటర్లో టీచర్ సరస్వతి ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్ లో 0-5 సంవత్సరాల పిల్లల బరువులు తీసి పోషణ స్థితి గురించి తల్లులకు తెలియజేయటం జరిగినది గర్భవతులకు బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెప్పటం జరిగినది .కార్యక్రమానికి ఏఎన్ఎమ్ శైలజ ఆశా సుజాత అం గన్వాడీ టీచర్‌సరస్వతిగర్భవతులుబాలింతలుపిల్లలతల్లులు పాల్గొన్నారు.

# ఫార్మసిటి..'మా కొద్దు"..!

**రద్దు చేసేంతవరకు ఆగదు ఈ యుద్ధం..!!**





**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
ఫార్మాసిటీ మా కొద్దు.. రద్దు చేసేంతవరకు ఆగదు ఈ యుద్ధం అంటు పంచాయతీ రాజ్ అధికారులను నిర్బంధించి ఆందోళన చేపట్టిన ఘటన సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం డప్పూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని డపూర్, మల్గి, వడ్డీ గ్రామాలకు చెందిన ఫార్మసిటీ భూ నిర్వాసితులు మూడవ రోజు ఆందోళన యధావిధిగా కొనసాగించారు. విధుల్లో భాగంగా డప్పూర్ గ్రామ పంచాయతీ అధికారి గ్రామానికి చేరుకొని పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తుండగా భూ నిర్వాసితులు వందల సంఖ్యలో పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొని కార్యదర్శిని నిర్బంధించారు. రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చి గ్రామ పంచాయతీ భవనం పై ఫార్మాసిటీ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను గోడకు ఇచ్చిన స్థానిక రైతులకు ఎందుకు సమాచారం ఇవ్వలేకపోయావని, ఫార్మాసిటీ కర్మాగారానికి కుమ్మక్కయ్యారు అంటూ కార్యదర్శిని నిలదీసి నిర్బంధించారు. విషయం తెలుసుకున్న ఇన్చార్జి ఎంపీడీవో సురేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకోగా ఆందోళన చేపడుతున్న భూనిర్వాసితులు ఏకంగా ఇన్చార్జి ఎంపీడీఓ ను సైతం స్పందించారు. దాదాపు రెండు గంటలకు పైగా నిర్బంధించి, కార్యాలయం ఎదుట రైతులు వందల సంఖ్యలో బైఠాయించి ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి హనుమంతు పోలీస్ ల సిబ్బందితో కలిసి నిర్బంధించిన అధికారులను తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. ప్రయత్నంలో పోలీసులు, రైతుల మధ్య కొంతమేర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎట్టకేలకు సీఐ రైతులతో చర్చించి మీరు అధైర్య పడకండి, చట్ట ప్రకారంగా మీకు అన్ని రకాల భద్రత కల్పిస్తానన్ని, నేను సైతం ఓ రైతు కుటుంబానికి చెందిన వ్యక్తిని నా భూమి సైతం రోడ్డు విస్తరణలో పోయిందని ఎస్పీ దృష్టికి నేరుగా మీ సమస్యను తీసుకెళ్లి జిల్లా కలెక్టర్ ను మీ సమస్య విన్నవించేందుకు సహకరిస్తానన్ని, చట్ట విరుద్ధంగా ఇలా అధికారులను నిర్బంధించడం ఎంత మాత్రం సరికాదని రైతులను సముదాయించారు. రైతులు ఇన్చార్జి ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రైతులు ఆందోళన విరమించారు. ఫార్మాసిటీ మా కొద్దు మాకు స్పష్టమైన హామీ వచ్చేంతవరకు నిరంతరం ఆందోళన చేపడుతామని రైతులు స్పష్టం చేశారు.

**కంటతడి పెట్టిన మహిళా రైతులు..!**
డప్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న ఆందోళనలో ఫార్మాసిటీ మహిళ భూ నిర్వాసితులు కన్నీటి పర్యంతమయ్యారు. సీఐ జక్కుల హనుమంతుకు విన్నవిస్తూ మా భూములు తీసుకోకండి, మాకు రోడ్డు పాలు చేయకండి, మా భూములే మాకు ఆధారం, ఈ భూములు పోతే మేము బతకడం కష్టం అంటూ పలువురు మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. రోధిస్తున్న పలువురు మహిళను సిఐ సముదాయించి శాంతింపజేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: పట్టణ సీఐ శివలింగం





**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం తెలిపారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం జహీరాబాద్ గ్రామీణ సబ్ ఇన్స్ పెక్టర్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శివలింగం మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్ లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై ప్రసాద్ రావు, కానిస్టేబుల్ నాగరాజు, షీ టీం ప్రతినిధి శానుబాయ్, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానివారు అధైర్య పడకండి

**కోహీర్ మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్**



**జహీరాబాద్ నీలగిరి వార్త 04:**
కోహీర్ మండలం పిచ్చెరాగడి గ్రామ రైతు వేదికలో బుధవారం కోహిర్ మండల వ్యవసాయ అధికారి నవీన్ సాంకేతిక కారణాలతో, రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ 2 లక్షల లోపు ఉన్న రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని వ్యవసాయ అధికారులు వారికి కేటాయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాలకు వెళ్లి రైతుల నుంచి సంబంధిత పత్రాలను తీసుకొని కుటుంబ సభ్యుల ఫోటోలను అంతర్జాలంలో పొందుపరుస్తున్నారని వ్యవసాయ అధికారి నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా మండల ఏఓ నవీన్ మాట్లాడుతూ గ్రామంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి రోజు రెండు గ్రామాలను ఎంపిక చేసుకుని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రైతులందరూ కూడా తమ సిబ్బందికి సహకరించి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. షెడ్యూల్ ప్రకారం గ్రామానికి రాలేకపోయిన రైతులు తర్వాత రోజు వేరే గ్రామంలో కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకోవచ్చని తెలిపారు. అలాగే 2 లక్షల పైబడిన మొత్తాన్ని ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ చేసిన తర్వాత నగదును బ్యాంక్ లలో చెల్లించాలని పేర్కొన్నారు.
ఈ యొక్క కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి సవిత, స్వాతి, ప్రశాంత్, రెట్కతులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత జర్నలిస్టు కుటుంబాలకు చేయూత

**నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన టీయూడబ్ల్యూజే కమిటీ**

**నిరాశ్రయ జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటాం**

**జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**




**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 4 :**
మున్నేరు వరద భీభత్సవానికి ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాలు జలమయమై ప్రజలు తీవ్ర నష్టానికి గురయ్యారని, అందులో పలువురు జర్నలిస్టు కుటుంబాలు కూడా సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారని అటువంటి జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కోరారు. నిరాశ్రయులైన పలువురు జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉండి ఆదుకోవాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆదేశానుసారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. మున్నేరు ఉధృతకి నిరాశ్రయులైన జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటామని అధైర్య పడుద్దని అభయమిచ్చారు. గతంలో అనేక ఘటనలు జరిగినప్పుడు జర్నలిస్టుల కుటుంబాలకు తమ యూనియన్ అండగా నిలిచిందని తెలిపారు. ఆపద సమయంలో ఆదుకోవడమే టీజేఎఫ్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీ పాషా, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు ఉదయ్, మందుల ఉపేందర్, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, శ్రీధర్ శర్మ, తిరుపతిరావు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, ఉత్కంఠం శ్రీనివాస్, మోహన్, జీవన్ రెడ్డి, కృష్ణారావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకటేశ్వర్లు, సాయి, రవీందర్, బాబు, ఉమేష్ పాల్గొన్నారు.

## డివిజన్ మరియు మండల సాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవసరమైన ఆదేశాలు జారీ చేశారు






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ కార్యాలయం నుండి డివిజన్ మరియు మండల సాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధిక వర్షాల ప్రభావం ఇంకా ముగిసిపోనందున అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రాణా, ఆస్తి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధిక వర్షాలతో చెడిపోయిన రహదారులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి వెంటనే రిపేర్ చేయాలని అన్నారు. అధిక వర్షాల వలన చనిపోయిన వారి వివరాలు, దెబ్బతిన్న ఇండ్ల వివరాలను అందించాలని రెవెన్యూ శాఖ అధికారులు ఆదేశించారు. అధిక వర్షాల వలన పాఠశాల భవనాలు దెబ్బతిని ఇబ్బందిగా మారిన పాఠశాలల వివరాలను అందించాలని, మరియు అవసరం అనుకుంటే పాఠశాలను సరి చేసేవరకు హాలిడేను ఇవ్వాలని. విద్యాశాఖ అధికారులకు సూచించారు. వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. వ్యాధుల ప్రబలకుండా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో వివిధ శాఖల జిల్లా అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు వరద బాధితులైన ప్రైవేట్ టీచర్స్‌కు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన అసోసియేషన్ నాయకులు

**వరద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి**

**అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాగర్**






**ఖమ్మం ప్రతినిధి నీలగిరి వార్త సెప్టెంబర్ 4.**
మున్నేరు వరద వలన తీవ్రంగా నష్టపోయిన మోతి నగర్ ,సారధి నగర్, బొక్కల గడ్డ ,పంపింగ్ వెల్ రోడ్డు ,జలగం నగర్, ఆర్టీసీ కాలనీ, నాయుడుపేట మొదలగు ప్రాంతాలలో నివసించే ప్రైవేటు టీచర్స్ కుటుంబాలను పరామర్శించి వారికి చేతనేనంతగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా మరియు రాష్ట్ర నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నేరు వరదకు శాశ్వత పరిష్కారం చూపాలని అలాగే తీవ్రంగా నష్టపోయిన వరద బాధితుల ను అందరినీ ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వారికి పునరావాస కేంద్రాలు కల్పించి ఆహార పదార్థాల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామాల కాంతారావు జిల్లా అధ్యక్షులు బి. సాగర్ డివిజన్ అధ్యక్షులు ఎడల్లి వెంకట్ జిల్లా నాయకులు ప్రణయ్, రవి, వెంకన్న, గుండా వెంకటేష్ .తదితరులు పాల్గొన్నారు.

## సేవలను గుర్తించండి - ఉద్యోగాలు కొనసాగించండి

**గురుకుల జోనల్ సమన్వయ అధికారిణికి ఏసిటీ వినతి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 4 :**
గత 10 సంవత్సరాలుగా అన్ని అర్హతలు ఉండి ఎటువంటి కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపరేషన్ చేసుకోవడానికి అవకాశం లేకుండా, తక్కువ వేతనానికి సెలవులు లేకుండా ఎక్కువ సమయం కేటాయించి, కరోనా లాంటి భయంకర సమయంలో కూడా గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేశామని మా సేవలను గుర్తించి అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ)గా మా ఉద్యోగాలు కొనసాగించాలని గురుకుల జోనల్ సమన్వయ అధికారి స్వరూపరాణి ని కలసి బుధవారం అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ) వినతిపత్రం అందజేశారు. అందుకు జెడ్సీవో స్వరూపరాణి సానుకూలంగా స్పందించి గురుకుల సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లి తన వంతుగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ) మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించాలని గురుకుల కార్యదర్శి ఒక్కరోజులో తీసుకున్న నిర్ణయం అయోమయానికి గురిచేసిందని, ఎటువంటి లోపాలు లేకుండా తక్కువ వేతనానికి గురుకులాల్లో పనిచేస్తున్నామని, సమాచారం ఇవ్వకుండా ఒక్కరోజులో అన్యాయంగా మమ్ములను తొలగించి మా కుటుంబాలను రోడ్డును పడేయడం న్యాయం కాదన్నారు. తక్షణమే మమ్ములను ఉద్యోగాల్లోకి తీసుకొని మాకు న్యాయం చేయాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అందరిని క్రోడీకరించి, పోరాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగాలు సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దార మమత, సుజాత, లత, కొరకొప్పుల సునీత, వీర నాగమణి, సుశీల, దుర్గ, సరస్వతి, శిరీష, మందుల రమాదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.



# అబ్దుల్లాపూర్‌మెట్ తహాశీల్దారును కలిసిన పెద్ద అంబర్ పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు



హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 4):
అబ్దుల్లాపూర్మెట్ నూతన తహాశీల్దారు గా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి ని బుధవారం పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త పల్లి జైపాల్ రెడ్డి, బ్యాంకు డైరెక్టర్ గంటా.మాజీ కౌన్సిలర్ గంట లక్ష్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాసేవ కోసం మా కుటుంబం ముందుంటుంది : ప్యాక్స్ చైర్మన్ కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
ప్రజాసేవ కోసం తమ కుటుంబం ముందుంటుందని ప్యాక్స్ చైర్మన్ కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం శాత్రాజుపల్లి వార్డులో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏనుగు తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కావడం సంతోషకరమని రెడ్డి సంఘం సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవలో తమ కుటుంబం ముందుంటుందని ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తామన్నారు గత కొద్ది సంవత్సరాలుగా తమ కుటుంబానికి రైతులతో ప్రజలతో విడదీయని సంబంధాలు ఉన్నాయన్నారు సన్మానించిన రెడ్డి సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం సుభాష్ యూత్ సభ్యులు ఏనుగు తిరుపతి రెడ్డి ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వేములవాడలో అన్నదాన సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## స్థలాన్ని పరిశీలించిన విప్ కలెక్టర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి :
తెలంగాణ లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో అన్నదానం సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలోని శివార్చన మండపం వద్ద సత్రం నిర్మాణానికి స్థలాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆలయ ఈఓ వినోద్ రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడాతు బీసీ అండ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తాను ఇటీవల స్వామి వారి దర్శనం సందర్భంగా చేసిన ప్రకటనలో భాగంగా ఈ రోజు స్థల పరిశీలన చేశామని తెలిపారు. రాజన్న భక్తులకు సులభంగా వేగంగా దర్శనం వసతి ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బ్రేక్ దర్శనం అమలు చేస్తునామని తెలిపారు. అలాగే భక్తులకు నిత్యం అన్న దానం అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రోజు 15,000 మంది భోజనం చేసేలా భవనాన్ని నిర్మించెలా ప్రతిపాదనలు రూపొందించాలని ఈ శనివారం లోగా అందజేయాలని అధికారులను ఆదేశించారు.





# ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటాం

## కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి

## బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 4:
గడిచిన వంద యేళ్ళల్లో రాష్ట్రంలో ప్రస్తుతం కురిసిన వర్షాలకే భారీ వరదలు వచ్చాయని, వీటి ద్వారా వేలాది కుటుంబాలు నిరాశ్రులయ్యాయని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసు మంచి మండలం తుమ్మల తాండ, పాలేరు, నాను తాండ, నర్సింహులగూడెం గ్రామాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి నష్టాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాలను మంత్రి ఓదార్చారు. దెబ్బతిన్న రోడ్లు, కల్వ ర్టులను పరిశీలించారు. దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిం చి, అధికారులను చర్యలకై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణాలోని పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయ న్నారు. వాగులు, వంకలు పొర్లి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిం దని, వేలాదిమంది కట్టుబట్టలతో మిగిలారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. సుమారు 5438 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాధమిక అంచనా ఉందని, రూ. 2 వేల కోట్ల తక్షణ సహాయం అందించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని మంత్రి అన్నారు. తడిసిన ధాన్యం కనీస మద్దతు ధరకు కొంటామని, తడిసిన బియ్యం



తీసుకొని సన్న బియ్యం ఇస్తామని ఆయన తెలిపారు. అధికా రులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి జరిగిన నష్టంపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. పంట నష్టంపై క్షేత్ర పరిశీలన చేయా లన్నారు. నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా పరిహారం అందుతుందని, కష్ట కాలంలో ప్రభుత్వం ఆదుకుం టుందని మంత్రి అన్నారు. నర్సింహులగూడెంలో బాధితుల కు మంత్రి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, పీఆర్ ఇఇ వెం కట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు రూ. ఐదు లక్షల చెక్కుల పంపిణీ అందజేసిన మంత్రి పొంగులేటి**

భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెం



దిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి బుధవారం అందజేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుటుంబాన్ని పరా మర్శించి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కు లను వారి కుమారులు ఎస్. కె. యూసుబ్, ఎస్. కె. షరీఫ్ లకు అందజేశారు. మృతుల కుటుంబం కోరిక మేరకు కూసు మంచిలో ఇంటి స్థలం కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రభు త్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుం టుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండగ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## పురపాలక కార్యాలయంలో శాంతి సమావేశం

## హాజరైన ఆర్డీవో మున్సిపల్ చైర్మన్ కమిషనర్ సిఐ అధికారులు ముస్లిం మత పెద్దలు వినాయక మండప నిర్వాహకులు కౌన్సిలర్



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలో ఈనెల 7న జరిగే వినాయక చవితి పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో మతసామరస్యాలకు ప్రతీకగా జరుపుకోవాలని దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు డి.ఎస్.పి గిరిబాబు మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ



కమిషనర్ భాస్కర్ రెడ్డి లు అన్నారు. పురపాలక కార్యాల యంలో బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ముస్లిం మత పెద్దలు వినాయక మండప నిర్వాహ కులతో శాంతి సమావేశాన్ని నిర్వహించాలి సందర్భంగా డిఎస్పి ఆర్డీవో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నిమర్జనం 16 తేదీన నిర్వహిస్తామని అన్ని వార్డుల నుండి వినాయక మండప నివాకులు విద్యుత్తు వినాయక పర్మిషన్ తీసుకోవాలని తెలి పారు. సమస్యలు ఉంటే వెంటనే పోలీస్ శాఖ మున్సిపల్ శాఖ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. రాత్రి సమయంలో నిర్వాహకులు వినాయక మండపాల వద్ద నిద్రించాలని పేర్కొ న్నారు. డీజే బాక్సులు ఏర్పాటు చేసేవాళ్లు ముందస్తుగా అను మతులు తీసుకోవాలని నిమజ్జన సమయంలో ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. ముందస్తు పోలీస్ పెట్రోలింగ్



సైతం నిర్వహిస్తామని పేర్కొన్నారు అన్ని డిపార్ట్మెంట్ల అధికా రులు నిమజ్జన రూట్లలో సర్వేలు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చెట్లను తొలగించి విద్యుత్ వైర్లకు ఆటంకం లేకుండా చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, దేవరకొండ తాసిల్దార్ సంతోష్ కిరణ్ ,విద్యుత్ ఏ ఈ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, మున్సిపల్ ఏఈ రాజు ,కౌన్సిలర్లు పొన్నెబోయిన భూదేవి సైదులు, కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ ,పులిజాల లక్ష్మీ శ్రీనివాస్ ఆదిత్య , గాజుల మురళి,మహమ్మద్ రైసోద్దీన్,గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నీల రవికుమార్, ఇలియాస్ పటేల్,ఎస్సై రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

నీలగిరి వార్త/ సెప్టెంబర్ 4 నల్గొండ జిల్లా ప్రతినిధి శంకర్

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో బిజెపి జిల్లా అధ్య క్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో అకాల వర్షాలకు వర దలకు నష్టపోయిన రైతులను పరామర్శించి వరదకు కొట్టుకు పోయిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జా తీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి నాయ కులు వీరెల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ అకాల వర్షంలు వర దల కారణంగా నల్లగొండ జిల్లాలో దాదాపుగా 800 ఎకరా లలో నష్టం జరిగింది అని రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని వారు మండిపడ్డారు వందల ఎకరాలలో ఇసుక దిబ్బలు ఏర్పడ్డాయని,కనీసం నష్ట



పోయిన రైతులను అంచనా కూడా వేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని తక్షణమే జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు, అధికారులు మబ్బు నిద్ర వదిలి,నష్టపోయిన పంట పొలాలను పరిశీలించాలని, పంట నష్టం అంచనా వేయాలని నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వా లని, రైతుల పొలాలలో ఏర్పడిన ఇసుక దిబ్బలను ప్రభుత్వ ఖర్చులతో తొలగించాలని తూములు కాలువలు మరమత్తులు చేయించాలని, సాగర్ఎడమ కాలువ కు లిఫ్ట్ లను మరమ్మ త్తులు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమాను అమలు చేయాలి అని, వారు డిమాండ్ చేశారు, మరియు నష్టపోయిన రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా రైతులు రైతులు శీను మహేష్,మాట్లాడుతూ ఏ ఒక్క అధికారులు గానీ ఏ పార్టీ నాయకుడు కానీ మమ్మల్ని పట్టించుకోవడంలేదని బా ధను వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్య క్షులు తుమ్మలపల్లి హనుమంత్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లం చర్ల అభి, బిజెపి జిల్లా అధికార ప్రతి నిధి, గాయం భరత్ రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు సీతారాం రెడ్డి, సత్యనారాయణ,బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ, బిజెపి నియోజకవర్గ నాయకులు, పెద్ద బోయిన వెం కటేశ్వర్లు, శివశంకర్, నక్క శ్రీనివాస్, పెదమాం ప్రసాద్ వెం కటేశ్వర్లు ఈట మహేష్, బట్టు మహేష్ గంగరాజు, నాగరాజు,అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసి మంజీరా నదిలోకి వరద నీరు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు

## బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం చేతుల మీదుగా.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులకు శుభవార్త. ఉమ్మడి జిల్లాకు వరప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిండుకుండలా మా రింది. బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు బాన్స్వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గేట్లు ఎత్తి మంజీరా నదిలోకి నీటిని విడుదల చేశారు. ఈ దృశ్యాన్ని చూడడానికి పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టంతో నిండడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసి మంజీరా నదిలోకి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గేట్లు నుంచి నీరు వస్తున్న దృశ్యాల వద్ద ఫో టోలు దిగడానికి ప్రజలు పోటీపడ్డారు. అనంతరం పో చారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆ భగవంతుని దయ వల్ల నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టంతో జలకళ నిండుకుందని పోచారం వెల్లడించారు. సాగర్ ఆయకట్టు కు రెండో పంటకు సాగునీటి డోకా లేదు అంటూ పో చారం శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గ రైతులకు ఈ ప్రాజెక్టుపై ఆధారపడి సాగు చేస్తుంటారు. ప్రస్తుతం పూర్తి నీటిమట్టం తో సాగర్ నిండుకుండలా మారడంతో రెండో పంటకు డోకా లేదు అంటూ పోచారం శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. అంతే కాకుండా నిజామాబాద్ పట్టణానికి తాగునీరు అందిం చడానికి నీటి కొరత లేదు అంటూ ఆయనవెల్లడించారు . నిజాంసాగర్ ఆయకట్టు కింద ఒక లక్ష 15 వేల ఎకరాల ఆయకట్టు ఉంది అంటూ పోచారం వెల్లడించారు.



# ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిరంతరం పర్యవేక్షిస్తున్న స్థానిక శాసనసభ్యులు మదన్మోహన్ రావు

నీలగిరి వార్త:
ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గ ప్రజలు ఇబ్బంది కలగకుండా సకాలంలో నష్టనివరణ చర్యలు చెప్పటిన 8 మండలాల ఎంపిడిఓ లను టెలికాన్ఫరెన్స్ కాల్ లో వారితో మాట్లాడి అభినందించిన స్థానిక ఎంఎల్ఎ మదన్ మోహన్ .



# కోరేపు లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ కడారి రాములు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన కోరేపు లక్ష్మయ్య గత 4 రోజుల క్రితం మరణించడం జరిగింది ఎస్సీ కులానికి చెందిన లక్ష్మయ్య కు ఇద్దరు పిల్లలు ఉన్నారు తెలంగాణా రాష్ట్రం వచ్చినాక గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పారని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు లక్ష్మయ్య కుటుంబం గత 6 రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వాళ్ళు గుడిసేలో ఉండడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వీరికి కాంగ్రెస్ ప్రభుత్వ మైనా డబల్ బెడ్రూం ఇవ్వాలని కోరేపు దుర్గయ్య తన పిల్లలతో తండ్రి మరణంతో వర్షంలో గుడిసె లో ఉండడం ఇబ్బందిగా ఉందని వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వీరి కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇచ్చి ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు వారికి బియ్యం అందించి పరామర్శించడం జరిగింది ఈ సమావేశంలో అధ్యక్షులు గాజుల పోశెట్టి డప్పు శ్రీను తెల్ల దేవరాజు కుమార్ లక్ష్మన్ కోరేపు క్రాంతి కోరేపు శ్రీను తదితర కార్మిక సంగం నాయకులు పాల్గొన్నారు.



# సుడిగాలి భీభత్సంతో నేలకొరిగిన భారీ చెట్లు

**సుడిగాలికి గల కారణాలు అటవీశాఖ అధికారులు సమగ్ర విచారణ జరపాలి**

**యానాల వెంకట్ రెడ్డి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:- పర్యావరణం లో మార్పు వల్ల సుడిగుండాలు ఏర్పడి ములుగు జిల్లా మేడారం -తడ్వాయి ఫారెస్ట్ లో భారీ వృక్షాలు ఒకే చోట మూడు కిలోమీటర్ల విస్తీర్ణంలో 120 కిలోమీటర్ల గాలి వేగంతో 200 హెక్టార్లలలో ఉన్న భారీ వృక్షాలు సుడిగాలి బీభత్సం,భారీ వర్షంతో పాటుగా వీచిన ఈదురు గాలులతో 50 వేల చెట్లు నేలమట్టం కావడం ప్రకృతి వైపరీత్యం వల్లే జరిగిం దని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ రాష్ట్ర కో. ఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి అన్నారు. టోర్నడో తరహా గాలులు పెను బీభత్సం సృష్టించాయని, తడ్వాయి అటవీ ప్రాంతానికి తీవ్ర నష్టం వాటిల్లిందని, గతంలో ఎప్పుడూ జరగని విధంగా గాలులు విరుచుకుపడి.. చెట్లు నేలకూలటం భాధకారమని వారు అన్నారు .ఈ విధ్వంసంలో అడవిలోని అరుదైన ఎగిస, జువ్వి, నారెప, నల్లమద్ది, తెల్లమద్ది, మారేడు, నేరేడు, ఇప్ప వంటి మిశ్రమ జాతుల చెట్లు కుప్పకూలిపోయాయి. ఈ గాలి విధ్వంసం గ్రామాల్లో జరిగి ఉంటే భారీగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగి ఉండేదని అన్నారు. ఇందుకు గల కారణాలు అటవీ శాఖ అధికారులు, శాస్త్ర వేత్తలు పరిశోధనచేసి సమగ్ర విచారణ జరపాలని అన్నారు.

# దేవరకొండ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా కుర్మేటి రవి ప్రసాద్ శర్మ

**బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా**

**తన ఎన్నికకు సహకరించిన బ్రాహ్మణులకు కృతజ్ఞతలు**

**బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం కృషి చేస్తా**

**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తో బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరుతా**

**బ్రాహ్మణులు ఐక్యతతో ముందుకు పోవాలి**

**పౌరోహితం చేస్తున్న బ్రాహ్మణులకు ప్రభుత్వం పింఛన్ అందించాలి**

**వయసుతో సంబంధం లేకుండా ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలి**

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ బ్రాహ్మణ సంఘం సంక్షేమం ,అభివృద్ధితో పాటు ఐక్యత, కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం తాను శాసన సభ్యుడు నేనావత్ బాలు నాయక్ ను సభ్యులచే కలిసి చర్చించి నిర్మాణం చేయడానికి కృషి చేస్తానని దేవరకొండ బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ శర్మ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క బ్రాహ్మణునికి తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. బ్రాహ్మణులు భక్తుడికి భగవంతుడికి సంధానకర్తగా వ్యవహరిస్తూ సమస్త ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో ధన ధాన్యాలతో తులతూగే విధంగా పూజలు నిర్వహిస్తారని తెలిపారు .అలాంటి బ్రాహ్మణులకు ప్రభుత్వం ప్రోత్సాహంగా పౌరోహితం చేస్తున్న బ్రాహ్మణులకు వయసుతో సంబంధం లేకుండా గౌరవ వేతనాన్ని అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం అందరిని కలుపుకొని శాసనసభ్యులతో చర్చిస్తానని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

చందంపేటమండలంలోని పోలేపల్లి మానావత్ తండా గ్రామానికి చెందిన రమావత్ సేవ్య కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60,000 వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద రమావత్ సేవ్య నాయక్ సీఎంఆర్ఎఫ్ చెక్కును దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి కోసం ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేసి అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంజుల మోతిలాల్, మాజి ఉప సర్పంచ్ రమేష్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, యువజన విభాగ మండల అధ్యక్షులు సాయి రాథోడ్,నాయకులు సంజీవ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీలోద్దీన్ మృతి బాధాకరం

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని 19వ వార్డుకు చెందిన రిటైర్డు ఎంఈఓ ఖాళీలోద్దీన్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని 19వ వార్డులో ఖాళీలోద్దీన్ మృత దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీలోద్దీన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఖాళీలోద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బాబా,ఇలియస్ పటేల్,చంద్రమౌళి,ఆఫ్రోజ్,ఖాజా,తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం**

**అందుబాటులోకి ఉచితంగా షుగర్ బీపీ ఈసీజీ 2డి ఈసిహెచ్ఓ పరీక్షలు**

**క్యాంపులో 230 మందికి ఉచిత పరీక్షలు**

**మందులు అందజేత**

**యశోద హాస్పిటల్ మలక్పేట హైదరాబాద్ వారిచే వైద్య పరీక్షలు**

**ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి సహాయంతో**

**సహకరించిన సంకు కొండల్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్కే హాస్పిటల్ హైదరాబాద్**

**నియోజకవర్గ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలు**

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ**

దేవరకొండ నీలగిరి వార్త







గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేరువ చేస్తున్నామని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. దేవరకొండ మండలంలోని జిల్లేపల్లి గ్రామాల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ యశోద హాస్పిటల్ మలక్ పేట హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ జిల్లేపల్లి వారిచే ప్రారంభించారు. గ్రామానికి చెందిన సంకు కొండల్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్కే హాస్పిటల్ హైదరాబాద్ సహకారంతో 220 వందల మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ వైద్యం కోసం పేద ప్రజలు ఖరీదైన ఆసుపత్రికి వెళ్లలేకపోతున్నారని కార్పొరేట్ ఆసుపత్రులను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించామని తెలిపారు. నేటి సమాజంలో లయన్స్ క్లబ్ సేవలను విస్తృత పరుస్తూ మరిన్ని ఉచిత వైద్య శిబిరాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్, జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, క్యాంపు చైర్మన్ నల్ల మాద నారాయణరెడ్డి, కో చైర్మన్ నారాయణ సింగ్, గాజుల రాజేష్ , గుద్దేటి జంగయ్య ,సంకు కొండల్ రెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ ఆర్కే హాస్పిటల్ హైదరాబాద్, డాక్టర్ పి జె శ్యామ్సన్, వనం శ్రీనివాసులు, నీల బుచ్చయ్య, కర్నాటి గోవర్ధన్, లకుమారపు మల్లయ్య, రఘురాం నాయక్, యశోద హాస్పిటల్ పిఆర్ఓ శ్రీధర్, గ్రామ యువకులు సంకు కొండల్ రెడ్డి, బెక్కరి కొండల్ రెడ్డి, ఏమి రెడ్డి రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఏటెల్లి వెంకటయ్య, పోతురాజు ధనరాజు, ఏటెల్లి వెంకటయ్య, సంకేపల్లి సుధాకర్ రెడ్డి, ఏటెల్లి రమేష్, సంకు మోహన్ రెడ్డి, గొట్టే శేఖర్ ,గొట్టే మల్లయ్య, సంకేపల్లి దామోదర్ రెడ్డి, ఆప్తమాలిస్టు హరి వైద్యులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అమ్మినా కొన్న నేరం: డీఎస్ఓ వెంకటేశ్వర్లు

**దేవరకొండ డివిజన్ రేషన్ డీలర్లతో సమీక్ష**

**అక్రమ పిడిఎస్ బియ్యందందాలో డీలర్లు దూరంగా ఉండాలి**

**దేవరకొండ డివిజన్లో జరిగే అక్రమ పిడిఎస్ బియ్యం కలెక్టర్ ఎస్పీ గమనిస్తున్నారు**

**డీలర్లు జాగ్రత్త పడకపోతే నష్టపోతారు ఏడు మండలాల డీలర్లతో డి.ఎస్.ఓ. ముఖాముఖి**

**కార్డుదారులకు సత్వర సేవలు అందించాలి**

**రేషన్ దుకాణంలో ధరల పట్టిక స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలి**

**రేషన్ బియ్యం లక్షలాది రూపాయలు ప్రభుత్వం చెల్లించి ఉచితంగా అందజేస్తుంది**

**పేదలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి బాసటగా నిలవాలి**

**నాగర్ కర్నూల్ కల్వకుర్తి నుండి దేవరకొండలో పాగా వేస్తున్న అక్రమ పిడిఎస్ బియ్యం దందాదారులు**

**ఎవ్వరినీ వదలం దొరికితే కేసులే**

**గతంలో స్టేషన్ బెల్ కొత్త చట్టాలలో నాన్ బెయిల్ కేసులు**

**పేదలకు అన్నం పెట్టే సేవ చేసే భాగ్యం డీలర్లకు దక్కింది**

**బియ్యం అందిస్తే చేతులెత్తి దండం పెడతారు**

**అక్రమంగా దందా ఎన్ని రోజులు సాగదు**

**పట్టుబడితే డీలర్షిప్ రద్దు**

**మొదటి తప్పుగా కేసు రెండవ తప్పుగా పీడీ యాక్ట్ నమోదు చేస్తాం**

**డీలర్లు అందరికీ హెచ్చరిక చేసిన పోలీస్ అధికారులు**

**జిల్లా మంత్రి సరఫరాల శాఖ జిల్లాకు మంచి పేరు తేవాలి**

**డీలర్లను కోరిన డిఎస్ఓ వెంకటేశ్వర్లు డీ.టీ లు హనుమంతు శ్రీనివాస్ గౌడ్ , సైదులు**

దేవరకొండ నీలగిరి వార్త







రేషన్ బియ్యం కొన్న అమ్మిన చట్టపరంగా నేరమని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం దేవరకొండ నియోజకవర్గం 6 మండలాల రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశాన్ని స్థానిక సాయి శివ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు కార్డుదారులకు బియ్యం అందించి వారి ఆకలిని తీర్చే భాగ్యాన్ని పొందాలని తెలిపారు. అనేక గ్రామాలలో రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారని సమాచారం మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశామని తెలిపారు .రేషన్ డీలర్ అంతా చేయించుకోవాలని తద్వారా రేషన్ డీలర్ల సమాచారం స్టాక్ బోర్డు ధరల పట్టికను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజా పంపిణీకి సంబంధించిన బియ్యం అమ్ముకున్న కొన్న అక్రమార్కుల జాబితాలో రేషన్ డీలర్లు చేరిన ప్రభుత్వపరంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సమయపాలన పాటిస్తూ డీలర్లు కార్డుదారులకు ఫిర్యాదులు లేకుండా అందించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు, దేవరకొండ సీఐ నరసింహులు డిటిలు హనుమంతు శ్రీనివాస్ గౌడ్, సైదులు, డివిజన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీద కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకుల పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త:



దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ నగర్లో ఉంటున్న గుండోజు కోటయ్య కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు అధ్యక్షుడు ఎన్విటి, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, సభ్యులతో కలిసి పంపిణీ చేయడం జరిగినది. అనంతరం అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ ఇలాంటి బీద కుటుంబాలను ఆదుకోవాలని స్వచ్ఛంద సంస్థలు వారికి చేతనైనంతవరకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కోటయ్యకు ఉన్న ఇల్లు కూడా కూలిపోవడం జరిగిందని ఇలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఎవరికి తోచిన సహాయం వారు చేయవలసిందిగా కోరినారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని, సమాజసేవ కార్యక్రమాలలో ఎప్పుడు ముందుంటుందని, దేవరకొండ నియోజకవర్గ ప్రజల అండదండలు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కి ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, వైయస్ కరుణాకర్, సత్యం టీచర్, గడ్డం వెంకటయ్య, ఎల్ఐసి యాదగిరి, చంద్రశేఖర్, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, గణపతి, నెల్వాలపల్లి శేఖర్, రాము, శోభన్, గణేష్, రాజ్ కుమార్, శ్రీకాంత్, ప్రవీణ్, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిని ఘనంగా సన్మానించిన అంబేద్కర్ నగర్ ప్రజలు

**హత్య కేసులో నిందితుల పక్షాన వాదించి కేసు గెలిచిన న్యాయవాదిని ఘనంగా సన్మానించిన పేదలు**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:: పదేళ్ల క్రితం జరిగిన హత్య కేసులో నిందితులుగా అభియోగం మోపబడిన సూర్యాపేట పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన సోమగాని ఉదయ్ రాజ్ మరియు ముగ్గురు వ్యక్తులపై నమోదు చేయబడిన కేసును వాదించి వారిని నిర్దోషులుగా విడుదల చేయించిన న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ గౌడ్ ను బుధవారం నాడు అంబేద్కర్ నగర్ కు చెందిన ప్రజలు జిల్లా కోర్టు చౌరస్తా వద్ద ఘనంగా సన్మానించారు. హత్యా నేరం మోపబడిన వారి తరపున కేసు వాదించి, వారిని నిర్దోషులుగా విడుదల చేయించిన న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పేదలకు న్యాయం చేస్తున్న సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భాదితుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అనుకోని విధంగా కేసులో అభియోగాలు మోపబడిన నలుగురు యువకుల తరపున న్యాయవాది ప్రదీప్ సూర్యాపేట జిల్లా కోర్టులో వాదించి కేసు గెలిచి, నిర్దోషులుగా విడుదల చేయించారని అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నేడు పేదలు కోర్టులో న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక పరిస్థితి లేదని, అటువంటి పేదల తరపున తాను కేసులు వాదించి వారికి న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కంచర్ల హరీష్, మనన్ హనుమాన్ సింగ్, సుజాత, రాజు, కొంపెల్లి హరీష్, మరియు వార్డు ప్రజలు ఇంద్రాల గురుస్వామి, కంచర్ల రామారావు, గోపగాని వెంకన్న, చెరకు రణధీర్, చిలకమ్రి శ్రీనివాస చారి, బాసాని రామదాసు, కుంభం నాగయ్య, పాలకూరి సైదులు, సిరికొండ నాగయ్య, దాసరి శ్రీనివాసు, వర్దెల్లి క్రాంతి, నజీర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్త నారయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 4: ఘట్టుప్పల్ మండలం తేరటుపల్లి గ్రామములో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిఆర్ఎస్ కార్యకర్త కోరే నారయ్య మృతి చెందడంతో బుధవారం బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కర్నాటీ వెంకటేశం 5 వేల రూపాయలు, పార్టీ మండల కన్వీనర్ ఇడం కైలాసం 5 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. వీరితోపాటు మాజీ ఎంపిటిసి గొరిగే సత్తయ్య 50 కేజీల బియ్యాన్ని పార్టీ గ్రామ శాఖతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మండలి కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు మలిగే వెంకటేశం, బిజిలి రాములు, చేరుకుపల్లి వెంకటయ్య, పగిళ్ళ సైదులు, బొట్ట సుప్రీం, పగిళ్ళ కొండయ్య, బండ యాదయ్య, పేర్వాల నర్సింహ, మలిగే పర్వతాలు,బండారు పూర్ణ, బిజిలి రామస్వామి పాల్గొన్నారు.

# కాల్వలో పడి వ్యక్తి మృతి



నీలగిరి వార్త సెప్టెంబర్ 4 నల్గొండ జిల్లా ప్రతినిధి శంకర్

బహిర్భూమికి వెళ్లి కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన నల్గొండ జిల్లా మిర్యాల గూడ మండలంలోని వెంకటాద్రి పాలెంలో బుధవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాద్రిపాలెం దుర్గ నగర్ చెందిన సోమవరపు మని (32) మధ్యాహ్నం సమయంలో దుర్గా నగర్ లోని మిషన్ భగీరథ ట్యాంకు పక్కన గల ఎనిమిదో నెంబర్ కాల్వ వద్దకు బహిర్భూమికి వెళ్ళాడు. నీటి కోసం కాలువలోకి దిగుతు ప్రమాదవశాత్తు పడిపోయాడు. అతనికి అప్పుడప్పుడు మూర్ఛ వ్యాధి ఉన్నందున కాల్వలో పడి మృతి చెందాడు మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు మృతుడు కాలువలో పడిన సమయంలో నీటి ప్రవాహం లేకపోయినప్పటికి కొద్దిపాటి నీరు ఉన్నా కూడా మూర్ఛవాది వల్ల మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## బిబిపేట మండల కేంద్రంలోని రైతులు తహసిల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
బీబీపేట్ కేంద్రంలో గల అయ్యప్ప వెంచర్ నిర్వాహకులు కొచ్చేరువులోకి వెళ్లే నీటి కాలువని పూర్తిగా తొలగించి వెంచర్ను విస్తరించి సమీపంలో చిన్న డ్రైనేజ్ ఆకారంలో నిర్మించారు. అయితే ఆ యొక్క కాలువ నుండి నిన్న, మొన్నటి తో పాటు ప్రస్తుత భారీ వర్షాలకు కూడా చెరువులోకి చుక్క నీరు రాలేదు. అధికారులు తక్షణమే పాత నీటి కాలువని పునరుద్ధరించాలని ఈ యొక్క సమస్యపై దృష్టి సారించి కొచ్చేరువు కాలువను గతంలో ఎలా ఉందేదో ఆ విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు బుధవారం నాడు బిబిపేట తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేనిచో ఆ ప్రాంత రైతులతో కలిసి ఆందోళన చేపడుతామని స్పష్టం చేసారు.

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామ్‌ని సన్మానించిన ఉప్పల



నీలగిరి వార్త:
చిక్కడపల్లి లోని త్యాగరాజ గానసభలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామ్ గారిని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ( ఐవిఎఫ్ ) నాయకులతో కలిసి ఘనంగా సన్మానించిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జేఏసీ చైర్మన్ గా రాష్ట్ర సాధన కోసం కోదండ రామ్ సేవలు అభినందనీయం అని ఆయన చేసిన సేవలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా గుర్తింపు ఇవ్వడం చాలా సంతోషమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజినీకాంత్ గుప్త జనగామ జిల్లా అధ్యక్షుడు బిజ్జల నవీన్ గారు, రాష్ట్ర యువజన సంఘం నాయకులు రామకృష్ణ నరేష్ గుప్త, భరత్ గుప్త సాయి గుప్త శ్రీధర్ వీరేందర్ గుప్త, టిజెఎస్ లీడర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి : ఏసిపి కాశిరెడ్డి





హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 4):
ప్రజలంతా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని వనస్థలి పురం ఏసిపి కాశిరెడ్డి సూచించారు. హయత్ నగర్ లోని ఎస్వీ కన్వెన్షన్ హాలో బుధవారం హయత్ నగర్ పోలీసు స్టేషను పరిధిలో ని వినాయక మండపాల నిర్వహకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను ఇబ్బందులు లేకుండా ఆహ్లాదక వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఏ సమస్య తలెత్తిన స్థానిక పోలీసలకు సమాచారం ఇవ్వాలన్నారు. వినాయక మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఇన్ స్పెక్టర్ పల్స .నాగరాజు గౌడ్, ఎస్ఐ లు నెహ్రూ, వెంకట్ రెడ్డి, సైదులు, లింగారెడ్డి, లక్ష్మీ నారాయణ, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ లు సిద్దెంకి కృష్ణా రెడ్డి, దండెం .కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండుగల రాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ ఇన్ స్పెక్టర్‌ను కలిసిన కౌన్సిలర్‌లు

హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 4):




హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పల్స .నాగరాజు గౌడ్ ను బుధవారం పెద్ద అంబర్ పేట్ పురపాలక సంఘం కౌన్సిలర్ సిద్దెంకి కృష్ణా రెడ్డి, సీనియర్ నాయకులు వడ్డేపల్లి విజేందర్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## 14వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్ జిల్లా అడిషనల్ కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి పట్టణ 14వ వార్డు, కాకతీయ నగర్‌లో ఆదివారం కురిసిన భారీ వర్షాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోడ కూలి పోవడంతో కాలనీవాసుల ఇంట్లో భారీగా వరద నీళ్లు వెళ్లడం వల్ల భారీ నష్టం జరిగినందున ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ జిల్లా అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసు కెళ్లగా వెంటనే స్పందించి. ఈరోజు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి పర్యటించారు, చైర్ పర్సన్ మాట్లాడుతూ మా వంతు ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత,పట్టణ కౌన్సిలర్లు, తయబా సుల్తానా సలీం, చాట్ల వంశీకృష్ణ, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.





## మట్టి వినాయకులను పోషించండి పర్యవరణాన్ని పరిరక్షించండి





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
వికారాబాద్ జిల్లా లోని కుమ్మరి కులవృత్తుల వారిని ప్రోత్సహించడానికి పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి గణపతులను పూజించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అదికారి కుంభం.ఉప్పేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం నుండి శిక్షణ పొందిన కుమ్మరుల వద్ద నుండి మట్టి గణపతులు విక్రయించాలని తెలియ జేశారు. మట్టి గణ పతులు కావలసిన వారు వీరిని సంప్రదించగలరు వికారాబాద్ నియోజక వర్గం లో కుమ్మరి అంజిలయ్య ఫోన్ నెంబర్. 9966466982, పరిగి నియోజక వర్గం లో కుమ్మరి గౌరీ శంకర్ ఫోన్ నెంబర్ 9676038986 , తాండూర్ నియోజక వర్గం లో కుమ్మరి శ్రీశైలం ఫోన్ నెంబర్. 9640518846, కోడంగల్ నియోజక వర్గంలో కుమ్మరి అంజిలయ్య ఫోన్ నెంబర్ 9391645200. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్లాస్టర్ అఫ్‌పారిస్‌ని నిర్మూలించడానికి చర్యలు చేపడుతున్నామని మట్టి గణపతులను పూజించాలని రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్స్,మున్సిపల్ కమీషనర్లు లను .తహిసిల్దార్లను,యం.పి.డి.ఓలను యువజన సంఘాలను కోరనైనది.

## ఆటో యూనియన్ సిఐటియు జెండా ఆవిష్కరణ



### ... ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జె.రుద్ర కుమార్

నీలగిరి వార్త చేవెళ్ల సెప్టెంబర్ 4
మొయినాబాద్ మండల పరిధిలోని అజిజ్ నగర్ చౌరస్తా వద్ద ఆటో యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నూతన జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జె. రుద్రకుమార్హాజరై మాట్లాడుతూ ఆటో కార్మికులు రవాణా రంగంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ప్రజలను వారి గమ్య స్థలాలకు చేరుస్తూ రవాణా రంగంలో పనిచేస్తున్నారని అన్నారు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం రవాణా రంగా కార్మికులపై అనేక నూతన చట్టాలు తీసుకొస్తూ భారత న్యాయ సంతతి చట్టాన్ని తీసుకువచ్చిందని ఈ చట్ట ప్రకారం రవాణా రంగ కార్మికులకు ఏ ప్రమాదం జరిగిన వారి తప్పు లేకపోయినా పూర్తి బాధ్యత డ్రైవర్లకు వర్తింపజేస్తూ 10 లక్షల రూపాయల జరిమానా ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తోందని అన్నారు కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ మొయినాబాద్ మండల పరిధిలో ఆటో కార్మి



కులకు ఏ ఇబ్బంది కలిగిన సిఐటియు వారికి అండగా ఉంటుందని అన్నారు ఆటో కార్మికుల సమస్యలపై సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు డప్పు ప్రవీణ్ గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రత్నం సిఐటియు మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ అజిత్ నగర్ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్ చెన్నయ్య కోశాధికారి ఉస్మాన్ ఉపాధ్యక్షులు రాజేందర్, బాబు, సహాయ కార్యదర్శులు వినోద్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్ తహశీల్దారును కలిసిన వడ్డేపల్లి విజేందర్ రెడ్డి



హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 4):

అబ్దుల్లాపూర్ మెట్ తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి ని బుధవారం పెద్ద అంబర్ పేట్ పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి విజేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## బంగారు మైసమ్మ తల్లి నీ దర్శించుకున్న ఉప్పల





నీలగిరి వార్త:
నాగోల్ లోని నువ్వుల బండలోని బంగారు మైసమ్మ తల్లి నీ టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్ర కళ, అనసూయ లక్ష్మణ్, జగదీశ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తహసిల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
బీబీపేట్ కేంద్రంలో గల అయ్యప్ప వెంచర్ నిర్వాహకులు కొచ్చేరువులోకి వెళ్లే నీటి కాలువని పూర్తిగా తొలగించి వెంచర్ను విస్తరించి సమీపంలో చిన్న డ్రైనేజ్ ఆకారంలో నిర్మించారు. అయితే ఆ యొక్క కాలువ నుండి నిన్న, మొన్నటి తో పాటు ప్రస్తుత భారీ వర్షాలకు కూడా చెరువులోకి చుక్క నీరు రాలేదు. అధికారులు తక్షణమే పాత నీటి కాలువని పునరుద్ధరించాలని ఈ యొక్క సమస్యపై దృష్టి సారించి కొచ్చేరువు కాలువను గతంలో ఎలా ఉందేదో ఆ విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు బుధవారం నాడు బిబిపేట తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.లేనిచో ఆ ప్రాంత రైతులతో కలిసి ఆందోళన చేపడుతామని స్పష్టం చేసారు.





నీలగిరి వార్త:
కేవీ యస్ గార్డెన్స్‌లో కామారెడ్డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా ప్రమాణం చేస్తున్న కంచర్ల లింగం , ప్రధాన కార్యదర్శి, కోశాధికారి , ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం చేయించిన గెస్ట్ ఆఫ్ హానర్ కైలాస్ శ్రీనివాస్ రావ్ , మోహన్ రెడ్డి, దయానంద్ గుప్త అన్ని వ్యాపారాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు. పాల్గొన్న గౌరవ అధ్యక్షులు గౌరీశంకర్ , మాజీ అధ్యక్షులు గజవాడ రవి .

## హయత్ నగర్ ఇన్ స్పెక్టర్‌ను కలిసిన పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 4):
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్ స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పల్స నాగరాజు గౌడ్‌ను బుధవారం పెద్ద అంబర్ పేట్ పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త పల్లి జైపాల్ రెడ్డి అధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.